4


## చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు

■ మారుమూల గ్రామాల నుంచి ఐఏఎస్, ఐపీఎస్‌లు కావాలి ■ ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా


# ప్రభాత సమాచారం

https: epaper. prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ ఆదివారం | 23 మార్చి 2025 | ■ 10 పేజీలు


7


## ఉగాది నుంచే సన్నాలు

### ముహూర్తం ఫిక్స్ చేసిన సర్కార్

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

ఇన్నాళ్లుగా ఊరిస్తున్న సన్నాలు ఇప్పుడు సంచిలోకి రానున్నాయి. ఎన్నికల హామీలో భాగంగా హస్తం సర్కార్ ఇచ్చిన మాట నిలుపుకునే ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి. ఇగో ఇస్తాం... అగో ఇస్తాం.. అన్నట్టుగా పలుమార్లు వాయిదాలు పడి, ప్రజలకు నిరాశ మిగిల్చిన సన్న రేషన్ బియ్యం పంపిణీ ఇప్పుడు ఎట్టకేలకు కార్యరూపం దాల్చేందుకు ఉవ్విళ్లూరుతోంది. ప్రజాపంపిణీ వ్యవస్థలో దొడ్డు బియ్యానికి గుడ్ బై చెప్పి లబ్ధిదారులకు సన్నాలు ఇవ్వబోతున్నట్టు మంత్రి ఉత్తమ్ ప్రకటనతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. గతంలో మాదిరిగా మాట తప్పకుండా పకడ్బందీగా పంపిణీకి సిద్ధమయ్యామని ఆయన చెప్పడంతో అంతా సంబురపడుతున్నారు. షడ్రుచుల పండుగ వేళ సన్నాల పంపిణీ వార్త ఇప్పుడు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ముందే పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చింది. హుజూర్‌నగర్ వేదికగా సర్కార్ సన్నబియ్యం ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నట్టు.. ముఖ్యమంత్రి చేతుల మీదుగా కార్యక్రమం ప్రారంభించడానికి సన్నద్ధమవుతున్నట్టు మంత్రి చెప్పారు. అదే రోజు రాష్ట్రవ్యాప్తంగా సన్నబియ్యం పంపిణీ అధికారికంగా ప్రారంభంకానుంది.

10


## కవ్వాల్ టైగర్ జోన్‌లోని సమస్యలను పరిష్కరించాలి

■ టైగర్ జోన్‌లో అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారు..

■ అటవీ ప్రాంత గ్రామాల్లో 3-ఫేస్ కరెంటు అందించడానికి అటవీ అధికారులు అడ్డుపడుతున్నారు

■ అభివృద్ధి పనులు జరుగుతున్న నియోజకవర్గంలో ఇసుక రవాణాకు అధికారులు అనుమతులు ఇవ్వాలి..

■ సమస్యలపై అసెంబ్లీలో గళమెత్తిన ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

కవ్వాల్ టైగర్ జోన్‌లో అటవీ అధికారులు అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారని, తక్షణమే అభివృద్ధి పనులు జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కోరారు. శనివారం శాసనసభలో ఖానాపూర్ నియోజకవర్గంలోని సమస్యలపై గళమెత్తారు. నియోజవర్గ పరిధిలో కవ్వాల్ టైగర్ ఫారెస్ట్ ప్రాంతాల్లోని గ్రామాల్లో 3ఫేస్ కరెంటు అందించడానికి అధికారులు అడ్డుకుంటున్నారని, కడెం మండలంలోని గంగపూర్ పరిసర ప్రాంతాలలో 3ఫేస్ కరెంటు ఏర్పాటు చేస్తే ఫారెస్ట్ అధికారులు ఆ గ్రామ ప్రజలను కార్యాలయాలకు పిలిచి ఇబ్బందులకు గురి చేసి అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిస్తున్నారన్నారు. అభివృద్ధి పనులకు ఇసుక రవాణాకు అనుమతులు ఇవ్వాలని ఆయన కోరారు.

2


## మాపై ఎందుకు చిన్నచూపు

■ సమస్యల పరిష్కారం కోసం కదం తొక్కిన ఆదివాసీలు ■ కలెక్టరేట్ ఎదుట ఆదివాసీల ఆందోళన

■ నాయకులు,అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు ■ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అధికారుల అండ

■ పోలీసులు, ఆదివాసీలకు మధ్య తోపులాట ■ సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం చేస్తాం

ప్రభుత్వం, అధికారులు ఆదివాసీల సమస్యలను పరిష్కరించడంలో తాత్సారం చేస్తున్నారని తుడుం దెబ్బ రాష్ట్ర నాయకుడు గణేష్ అన్నారు. ఎన్నో ఏళ్లుగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని 72 సర్వే నెంబర్‌లో గల కొమరం భీమ్ కాలనీలో నివాసం ఉంటున్న ఆదివాసీల సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్, అధికారులు, ప్రజాప్రతినిధుల కాళ్లావేళ్లా పడినా పట్టించుకోవడం లేదంటూ శనివారం కలెక్టరేట్ ఎదుట వందలాది మంది ఆదివాసీలు ఆందోళన చేపట్టారు.

## గంజాయి, మత్తు పదార్థాలను అరికట్టాలి

5లో

■ దాబాలలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట

■ రోడ్డు ప్రమాదాలకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

■ ఇచ్చోడ, నేరడిగొండ, సిరికొండ పోలీస్ స్టేషన్‌లను తనిఖీ చేసిన ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్





## ఇక ఫోన్ ఇన్ ద్వారా 'ప్రజావాణి'

అధిక ఉష్ణోగ్రతల కారణంగా జిల్లాలోని మారుమూల ప్రాంతాల ప్రజల సహాయార్థం ప్రతి సోమవారం టెలిఫోన్ ద్వారా ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.

## మంత్రి సీతక్కపై అనుచిత వ్యాఖ్యలు రావి శ్రీనివాస్‌కు షోకాజ్ నోటీసులు

కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ.. సొంత పార్టీ నేతలపై వ్యవహరిస్తున్న తీరుపై అధిష్టానం సీరియస్‌గా ఉంది. ఈక్రమంలో కాంగ్రెస్ పాలనకు వ్యతిరేకంగా, పార్టీ నేతలపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు షోకాజ్ నోటీసులు జారీ చేసి.. పార్టీ నుంచి సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. ఇది మరువక ముందే.. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ కాగజ్‌నగర్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ రావి శ్రీనివాస్ ఇటీవల మంత్రి సీతక్కపై పలు విమర్శలు చేశారు. దీంతో ఆయనపై కాంగ్రెస్ పార్టీ నేతలు క్రమశిక్షణ కమిటీకి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు టీపీసీసీ క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ జి.చిన్నారెడ్డి షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

వివరాలు 10లో



# సమస్యల పరిష్కరం కోసం కదం తొక్కిన ఆదివాసీలు




- కలెక్టరేట్ ఎదుట ఆదివాసీల ఆందోళన
- నాయకులు,అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు
- రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అధికారుల అండ
- పోలీసులు, ఆదివాసీలకు మధ్య తోపులాట
- సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం చేస్తాం

**ఆదిలాబాద్, మార్చి 22 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం, అధికారులు ఆదివాసుల సమస్యలను పరిష్కరించడంలో తాత్సారం చేస్తే నక్సలైట్లుగా మారైనా సమస్యలు సాధించుకుంటామని ఆదివాసీ తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు గణేష్ హెచ్చరించారు. గత ఎన్నో ఏళ్లుగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని 72 సర్వే నెంబర్‌లో గల కొమరం భీమ్ కాలనీలో నివాసం ఉంటున్న ఆదివాసుల సమస్యలను పరిష్కరించాలని సానుకూలంగా, సామరస్యంగా జిల్లా కలెక్టర్, అధికారులు ప్రజాప్రతినిధుల కాళ్లావేళ్లా పడినా పట్టించుకోవడం లేదని అన్నారు. ఆదివాసులు సమస్యల పరిష్కారం కోసం శనివారం పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఉదయం 10 గంటల నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం గేటు వద్ద ముట్టడి చేపట్టి బైఠాయించి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారుల తీరును ఎండగడుతూ వ్యతిరేక నినాదాలతో హోరెత్తించారు. ఈ క్రమంలో పోలీసులకు, ఆదివాసులకు మధ్య తోపులాట జరిగింది. అనంతరం ఆదివాసీ నాయకుడు గేడం గణేష్ ఆదివాసులకు నచ్చ చెప్పడంతో ఆందోళన సద్దుమణిగింది. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ఈ క్రమంలో జిల్లా అధికార యంత్రాంగం కలెక్టర్, ఎస్పీ, ఆర్డీఓ, ఎంఆర్వోలు కూడా భూ కబ్జాదారులకు, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు అండగా నిలుస్తున్నారు తప్ప తమను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇప్పటికే ఎన్నో విధాలుగా అధికారులకు, ప్రభుత్వానికి వినతులు అందించినా ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. సామరస్యంగా మా సమస్యను పరిష్కరించకపోతే నక్సలైట్లుగా మారాల్సి ఉంటుందని హెచ్చరించారు. గతంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా పనిచేసిన జోగు రామన్న, ప్రస్తుత ఎంపీ జి.నగేష్, ఎమ్మెల్యే పాయల శంకర్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీనివాస రెడ్డి సైతం ఆదివాసులను పట్టించుకోవడం లేదన్నారు. తాము నివాసం ఉంటున్న స్థలంలో గుడిసెలు వేసుకున్న ఆదివాసులకు కరెంటు, మంచినీటి సౌకర్యం కల్పించాలని, పట్టాలు అందించాలని పలుమార్లు మంత్రి సీతక్కకు విన్నవించినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కాలనీలో కరెంటు సౌకర్యం కల్పించాలని ఆదిలాబాద్ జిల్లా ట్రాన్స్‌కో ఎస్ఈకి వినతిపత్రం అందించినా ఫలితం లేదన్నారు. తమ దరఖాస్తులు ప్రభుత్వానికి చేరవేయడం లేదని మండిపడ్డారు. ప్రజల సొమ్ముతో లక్షలకు లక్షల జీతాలు తీసుకుంటున్న జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఆర్డీఓ, ఎమ్మార్వోలు ప్రజల కోసం పనిచేయకపోతే తమ పదవులకు,ఉద్యోగాలకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కళ్ల ఎదుట రియల్ ఎస్టేట్ వ్యాపారి కళ్యాణ్ భూమారెడ్డి ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని లక్షలు, కోట్లు సంపాదిస్తున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఆర్డీఓ, ఎమ్మార్వోలకు ఈ కబ్జాలు కనిపించడం లేదా అని అన్నారు. ఇప్పటికైనా తమ రాజకీయాలను పక్కనపెట్టి ప్రజాప్రతినిధులు, ఆదివాసులకు అండగా నిలవాలని, అధికారులు సైతం కోర్టులో చట్టాలు అంటూ ఆదివాసుల పట్ల చిన్నచూపు చూడకుండా అసలైన భూ ఆక్రమణదారులను గుర్తించి వారిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కొవాల్సి వస్తుందన్నారు. ఆదివాసీ మహిళలు, తుడుం దెబ్బ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## డిగ్రీ గెస్ట్ లెక్చరర్ల సమస్యలపై అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

**ఉట్నూర్, మార్చి 22 (ప్రభాత సమాచారం)**

గత కొన్ని ఏళ్లుగా ప్రభుత్వ డిగ్రీ కాలేజ్‌లలో విధులు నిర్వర్తిస్తున్నా గెస్ట్ లెక్చరర్ల సమస్యలపై శనివారం అసెంబ్లీలో ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ప్రస్తావించినందున ఉట్నూర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ గెస్ట్ లెక్చరర్లు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఉట్నూర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ గెస్ట్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర నాయకులు సోగాల ప్రవీణ్, సయ్యద్ జావిద్ అలి మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలో డిగ్రీ కాలేజ్ లో గెస్ట్ లెక్చరర్ల కోసం ఇంటర్వ్యూలు ద్వారా ఎంపిక కావడం జరుగుతుందన్నారు.తమకు ప్రతి సంవత్సరం ఆటో రెన్యువల్ చేసి, 12నెలల జీతం చెల్లించాలని, ఇతర సమస్యలపై నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జు పటేల్‌ను కలసి విన్నవించడం జరిగిందన్నారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టిలో తీసుకెళ్లేందుకు శనివారం అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించడాన్ని ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల గెస్ట్ లెక్చరర్లు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డీఎంగా ప్రతిమా రెడ్డి

**ఆదిలాబాద్, మార్చి 22 (ప్రభాత సమాచారం)**



ఆదిలాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్‌గా ప్రతిమారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం ఆమె కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇది వరకు ఇక్కడ డిపో మేనేజర్‌గా పని చేసిన కల్పన జగిత్యాల జిల్లాకు బదిలీ అయ్యారు. నూతన డీఎంగా బాధ్యతలు స్వీకరించిన ఆమెకు ఉద్యోగులు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్టీసీని లాభాల బాటల్లో నడిపించేందుకు ప్రయాణికులతో చేరువై కృషి చేస్తానని నూతన డీఎం పేర్కొన్నారు.

# నేరస్తులకు శిక్ష పడడంలో బాధ్యతగా వ్యవహరించాలి







- బాధితులకు న్యాయం జరిగే విధంగా కోర్టు డ్యూటీ కానిస్టేబుళ్లు కృషి చేయాలి
- పబ్లిక్ ప్రాసిక్యూటర్ సూచనలు పాటించాలి
- ప్రతిభ చూపిన సిబ్బందికి ప్రశంస పత్రాల అందజేసిన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**మంచిర్యాల, మార్చి 22 (ప్రభాత సమాచారం)**

నేరస్థులకు శిక్ష పడితేనే నేరాల సంఖ్య తగ్గుతుందని, బాధితులకు న్యాయం జరిగే విధంగా కోర్టు కానిస్టేబుళ్లు కృషి చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా అన్నారు. శనివారం కమిషనరేట్ కార్యాలయంలో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ లలో పనిచేస్తున్న కోర్టు డ్యూటీ అధికారులు, లైజనింగ్ అధికారులతో సీపీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరస్థులకు శిక్షపడే విధంగా సాక్షులను ప్రవేశపెట్టి ట్రయల్ సజావుగా జరిగేలా చూడాలన్నారు. కోర్టులో బాధితులకు న్యాయం జరిగే విధంగా మానవత్వంతో మెదలాలి, దోషులకు శిక్ష పడడంతో కోర్టు కానిస్టేబుళ్ల బాధ్యత చాలా కీలకమైదని, నేరస్థులకు వారెంట్స్, సమన్లు సత్వరమే ఎగ్జిక్యూట్ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కోర్టు ప్రాసిక్యూషన్‌కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు తెలియజేయాలని, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సలహాలు, సూచనలు పాటించాలని, కోర్టులో పెండింగ్‌లో ఉన్న ట్రయల్ కేసులు, వారెంట్లు, సమన్లు సీసీటీఎన్ఎస్‌లో డాటా ఎంట్రీ చేయాలన్నారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటే పోలీసులపై మనపై నమ్మకం పెరుగుతుందన్నారు. కోర్టు డ్యూటీ విధుల్లో క్రమశిక్షణ నిబద్ధతతో పనిచేస్తూ హత్య, హత్యయత్నం, చీటింగ్ కేసులలో నిందితులకు శిక్షలు పడే విధంగా కృషిచేసిన, లోక్ అదాలత్ కేసులలో ప్రతిభ చూపిన కోర్టు డ్యూటీ సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ(అడ్మిన్) రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లా రెడ్డి, లీగల్ సెల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ, సీసీఆర్‌బీసీ ఇన్‌స్పెక్టర్ సతీష్, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, సిసి హరీష్ తో పాటు పెద్దపల్లి, మంచిర్యాల కోర్టు డ్యూటీ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్‌పై విద్యార్థులకు అవగాహన

**దండేపల్లి, మార్చి 22 (ప్రభాత సమాచారం)**

ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమంలో భాగంగా శనివారం దండేపల్లి మండలంలోని మామిడిపల్లి ఎంపీపీ ఎస్ దొరగారిపల్లె పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు హర్యానా రాష్ట్రం వేషధారణలో హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ హాజరై మాట్లాడుతూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 1 మనదేశాన్ని రాష్ట్రాల యూనియన్‌గా అభివర్ణించిందని, యూనియన్ అంటే నాశనం చేయడానికి ఆస్కారం లేనిది అని అర్థం. యూనియన్ అనేది మతాలు, సంస్కృతులు, తెగలు, భాషలు, వంటకాల విభిన్న కలయిక. భిన్నమైన, బహుభాషా, బహుళ సంస్కృతులతో కలగలిసిన భారతదేశం వంటి దేశం మరేదీ లేదు. ఇంకా సంప్రదాయాలు, సంస్కృతులు, విలువల వంటి పురాతన హద్దులకు మనదేశం కట్టుబడి ఉందని, ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ లక్ష్యం ఇదే అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంజుల. అదేశ్వరీ. అంగన్వాడీ కార్యకర్త లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలతో మానసికోల్లాసం

**జన్నారం, మార్చి 22 (ప్రభాత సమాచారం)**

క్రీడలు శారీరక దారుణ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని పిసిఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు ములుగు ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం పీసీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువతకు వాలీబాల్ కిట్‌ను అందజేశారు. క్రీడలతో మానసిక ఉల్లాసం, దారుఢ్యం పెంపొందుతాయన్నారు. కార్యక్రమంలో పీసీఆర్ ఫౌండేషన్ సభ్యులు శంకర్, జలంధర్, తదితరులు పాల్గొన్నారు.





## పదవ తరగతి పరీక్షలు
# పకడ్బందీగా నిర్వహించాలి

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ - పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్**

**మంచిర్యాల, మార్చి 22 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో 10వ తరగతి వార్షిక పరీక్షలు పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని గర్మిళ్ళ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ట్రినిటీ ఉన్నత పాఠశాలలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్యతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షల నిర్వహణ కొరకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, ఆర్.టి.సి. బస్సులు, ప్రశ్నా, జవాబు పత్రాల రవాణా, బందోబస్తు, పారిశుద్ధ్యం అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. అత్యవసర వైద్య సేవల నిమిత్తం వైద్య సిబ్బందిని నియమించి అవసరమైన మందులు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో పరీక్షల నిర్వహణ కొరకు 49 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షల రెండవ రోజు 9 వేల 185 మంది హాజరు కావలసి ఉండగా 9 వేల 163 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరయ్యారని, గతంలో అనుత్తీర్ణులైన వారు 3 మంది హాజరు కావలసి ఉండగా ఒక్కరు హాజరయ్యారని, మొత్తంగా 99.74 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని తెలిపారు. పరీక్షల రాష్ట్ర పరిశీలకులు సత్యనారాయణరెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రశ్నాపత్రాల స్టోరేజ్ పాయింట్‌ను సందర్శించి ప్రశ్నాపత్రాల పంపిణీ విధానాన్ని పరిశీలించిన అనంతరం మంచిర్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, హాజీపూర్ 1, లక్షెట్టిపేటలో 2, దండేపల్లిలో 2, జన్నారంలో 1 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. జిల్లా విద్యాధికారి మంచిర్యాలలో 5, నస్పూర్‌లో 1 పరీక్షా కేంద్రాలను, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్ 1 పరీక్షా కేంద్రాన్ని, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 20 పరీక్షా కేంద్రాలను సందర్శించారని తెలిపారు. నిన్న జరిగినటువంటి పొరపాట్లు మళ్లీ జరగకుండా పరిక్ష ప్రారంభానికి ముందే సంబంధిత సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



### ఏప్రిల్ 1 నుంచి సన్న బియ్యం
# పంపిణీ చేయాలి

**రేషన్ డీలర్లు, రెవెన్యూ అధికారుల సమావేశంలో నిర్మల్ అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్**





**నిర్మల్, మార్చి 22 (ప్రభాత సమాచారం)**

ఏప్రిల్ 1నుండి ప్రజలకు సన్న బియ్యాన్ని పంపిణీ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు. రేషన్ దుకాణాలలో సన్నబియ్యం సరఫరా అంశంపై రేషన్ డీలర్లు, రెవెన్యూ అధికారులతో ఆయన శనివారం తన ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్ 1వ తేదీ నుంచి అన్ని రేషన్ దుకాణాలలో సన్నబియ్యాన్ని పంపిణీ చేయాలన్నారు. ప్రజలెవరికి ఎట్టి పరిస్థితుల్లోనూ దొడ్డు బియ్యాన్ని ఇవ్వవద్దు అన్నారు. సన్న బియ్యం జారీ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా ఉండాలన్నారు. వేసవికాలం ఎండలు అధికంగా ఉన్నందున్న రేషన్ దుకాణాలకు వచ్చే ప్రజల దాహార్తి తీర్చేందుకు మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాట్లు చేయాలని, ప్రజలుకు ఎండ నుంచి రక్షణ కల్పించేలా తగిన ఏర్పాట్లను చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సివిల్ సప్లయిస్ డిఎం వేణుగోపాల్, డిఎస్ఓ కిరణ్ కుమార్, రేషన్ డీలర్లు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ కుటుంబాలకు అండగా ఉంటాం

- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా
- గుండెపోటుతో మృతి చెందిన కానిస్టేబుల్

**కుటుంబ సభ్యులకు భద్రత చెక్ అందజేసిన సీపీ..**



**మంచిర్యాల, మార్చి 22 (ప్రభాత సమాచారం)**

రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ మంచిర్యాల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో మృతి చెందిన నాగరాజు భార్య విజయకుమారికి భద్రత చెక్కును శనివారం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అందజేశారు. ఈ సందర్భంగా మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబ ప్రస్తుత స్థితిగతులను ఆయన అడిగి తెలుసుకోవడంతో పాటు, వారి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వపరంగా అందాల్సిన ఇతర బెనిఫిట్లను తక్షణమే అందజేసేవిధంగా చూస్తామన్నారు. పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చడంతో పాటు వారి కుటుంబాలకు అండగా ఉంటామని సీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, ఏఓ శ్రీనివాస్, సూపరింటెండెంట్ సంధ్య, పోచలింగం పాల్గొన్నారు.

# తహసీల్దార్ భవనానికి నిధులు మంజూరు



**కుభీర్, మార్చి 22 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రమైన కుబీర్ మేజర్ గ్రామ పంచాయతీ లో గత కొన్ని సంవత్సరాల కాలం నుండి మండల ప్రజలకు సేవలందించేందుకు తహసీల్దార్ భవనం లేక అధికారులు, మండల ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదురుకోవడం చూసి ప్రజలకు ఇబ్బందులు రాకుండా ఉండేందుకు కృషి చేస్తానని ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ గత కొన్ని రోజుల క్రితం మండల కేంద్రానికి ఓ సమావేశానికి హాజయ్యారు. దీంతో అక్కడి ప్రజలు, నాయకులు ఎన్నో ఏండ్ల నుంచి తహసీల్దార్ భవనానికి స్వంత భవనం లేక బి సి వసతి గృహంలో పనులు చేపట్టడం జరుగుతుందన్న విషయం తెలపడంతో ఎమ్మెల్యే మండల ప్రజలు నూతన భవనం మంజూరు చేస్తానని చెప్పడం జరిగింది. శనివారం తహసీల్దార్ భవనానికి ఎస్‌డిఎఫ్ కింద 50లక్షల నిధులు మంజూరు కావడం జరిగిందని బీజేపీ మండల అధ్యక్షులు ఏశాల దత్తాత్రి తెలిపారు. నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు మండల ప్రజలు, నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు గంగాశేఖర్, లింబాద్రి కనకయ్య పాల్గొన్నారు.



# నీటి సంరక్షణ.. ప్రతీ ఒక్కరి బాధ్యత

**కడెం, మార్చి 22 (ప్రభాత సమాచారం)**

సకల జీవరాశి మనుగడకు మూలాధారమైన నీటిని సంరక్షించడం ప్రతీ ఒక్కరి బాధ్యత అని జిల్లా భూగర్భ జల శాఖ అధికారి పి.శ్రీనివాస బాబు అన్నారు. ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా శనివారం కడెం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు, మహిళ సమాఖ్య సభ్యులకు నీటి పొదుపు, నిత్యజీవితంలో నీటి ప్రాముఖ్యత, ఇంకుడు గుంతలు, తదితర అంశాలపై భూగర్భ జల శాఖ అధికారులు అవల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా భూగర్భ జల శాఖ అధికారి పి. శ్రీనివాస బాబు మాట్లాడుతూ నీరు లేకుంటే మానవ మనుగడ సాధ్యం కాదని, మనుషులకే కాకుండా జీవులన్నింటికీ నీరు చాలా అవసరమని తెలిపారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా నీటిని వృధా చేయకుండా పొదుపు చేయాలన్నారు. భూగర్భ జల వనరులను పెంచడానికి వాననీటి సంరక్షణ ఎంతో ముఖ్యమని అన్నారు. ఉపరితల జలం మన అవసరాలకు సరిపోవడం లేదని, భూగర్భ జలాల పెంపునకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. చెక్‌డ్యామ్‌ల నిర్మాణం, చెరువుల మరమ్మతుల ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని, జలవనరులను సంరక్షించి ప్రకృతిని కాపాడుకోవడానికి అందరూ బాధ్యతగా ఉండాలన్నారు. ఎన్నో దేశాలు నీరు దొరకక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని. నీటిని పొదుపు చేయడం ద్వారా భావితరాలకు నీటిని అందించిన వారమవుతామని తెలిపారు. అనంతరం డీఆర్డీఓ విజయలక్ష్మి మాట్లాడుతూ, ప్రతి ఇంటికి ఒక ఇంకుడు గుంతను ఏర్పాటు చేసుకోవడం ద్వారా వర్షపు నీరు, నిత్యవసరాలకు వినియోగించిన నీరు ఇంకుడు గుంతలలో ఇంకి భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయి అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఇంకుడు గుంటల నిర్మాణం చేపట్టాలన్నారు. ఆదర్శ రైతులు మల్లేష్, రాజమల్లు, బైరి గంగరాజులను అధికారులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ అరుణ, మండల వ్యవసాయ అధికారి దినేష్, ఉద్యానవన అధికారి స్పందన, ఈజీఎస్ హెచ్ఆర్ సుధాకర్ , మిషన్ భగీరథ ఏఈఈ అభిలాష్, నీటిపారుదల ఏఈఈ విశాల్, మండల పంచాయతీ రాజ్ అధికారి కవిరాజ్, రైతులు, మహిళా సమాఖ్య సంఘ సభ్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సామాజిక అంశాలపై అవగాహన ఉండాలి



**నిర్మల్, మార్చి 22 (ప్రభాత సమాచారం)**

విద్యార్థులంతా పాఠశాల స్థాయి నుంచి సామాజిక అంశాలపై అవగాహనను కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో బాలశక్తి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ సందర్శనకు వచ్చిన నిర్మల్ కేజీబీవీ విద్యార్థినులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సామర్థ్యాలు పెంచేందుకు జిల్లాలో ప్రత్యేకంగా బాలశక్తి కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. విద్యార్థులకు కలెక్టర్ కార్యాలయ పనితీరు, రెవెన్యూ అంశాలు, తదితర విషయాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులంతా చరిత్ర, రాజ్యాంగం, జనరల్ నాలెడ్జ్‌పై పట్టు సాధిస్తే ప్రభుత్వ ఉద్యోగాలను సులభంగా సాధించవచ్చున్నారు. పలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు సమీకృత జిల్లా కార్యాలయాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో అధికారులు సలోమి కరుణ, శ్రీనివాస్, కేజీబీవీ విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.



# మారుమూల గ్రామాల నుంచి ఐఏఎస్, ఐపీఎస్‌లు కావాలి








- చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు..
- నిర్మాణ్, సర్వీస్ నౌ సంస్థ సేవలు అభినందనీయం
- నాణ్యమైన విద్యనందిస్తున్న దిశ మోడల్ స్కూల్
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- చించుఘాట్ గ్రామంలో పర్యటించిన కలెక్టర్

**ఆదిలాబాద్, మార్చి 22 (ప్రభాత సమాచారం)**
అదిలాబాద్ రూరల్ చించుఘాట్ గ్రామాన్ని శనివారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ్, సర్వీస్ నౌ సంస్థ దత్తత తీసుకొని గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతున్నారని అభినందించారు. గ్రామంలో మౌలిక వసతులతో పాటు విద్య, వైద్యం, ఆర్థికంగా అభివృద్ధి పథంలో ముందుకు వెళుతున్నదని, ఆ సంస్థ నుండి వచ్చిన 20 మంది గ్రామాలను దత్తత తీసుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా 34 కుటుంబాలు గ్రామంలో ఉన్నాయని, వీటితో పాటు 17 గ్రామాలను దత్తత తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సంస్థ గత 5 సంవత్సరాల నుండి సేవలు అందిస్తున్నారని అన్నారు. దిశ మోడల్ స్కూల్ ద్వారా నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందిస్తున్నారని, విద్యార్థులు బాగా చదువుకొని భావితరాలకు ఆదర్శంగా నిలవాలని, గ్రామాల నుండి ఐఏఎస్, ఐపీఎస్‌లు కావాలని కోరారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మారుమూల గ్రామాల్లోని పిల్లలను తల్లిదండ్రులు బాగా చదివించాలన్నారు. అనంతరం ఎడ్ల బండ్లను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్, సంభందిత అధికారులు, పాల్గొన్నారు.



## శిక్షణ పూర్తి చేసుకున్న ట్రైనీ కలెక్టర్

**ఆదిలాబాద్, మార్చి 22 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లాకు శిక్షణలో భాగంగా ట్రైనీ కలెక్టర్‌గా వచ్చిన అభిగ్యాన్ మాల్వియ శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయనకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆయనను జ్ఞాపికతో సన్మానించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, డీఎఫ్‌వో ప్రశాంత్ బాజీరావ్, సబ్ కలెక్టర్ యువరాజ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వడగండ్లతో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన అధికారులు



**జన్నారం, మార్చి 22 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలంలోని పలు గ్రామ శివారులలో వడగండ్ల వానతో జరిగిన పంట నష్టాన్ని శనివారం స్థానిక తహశీల్దార్ రాజ మనోహర్ రెడ్డి, వ్యవసాయ అధికారి సంగీత పరిశీలించారు. మొర్రిగూడ గ్రామ శివారులోని రైతుల పొలాల్లో వేసిన మొక్కజొన్న పంటలను పరిశీలించారు. వడగండ్లవానతో జరిగిన పంట నష్టాన్ని ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామన్నారు.

## మొక్కజొన్న పంటకు తీవ్ర నష్టం

**కాగజ్‌నగర్, మార్చి 22 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్ మండలం అంకోడ గ్రామంలో వర్షం, పెనుగాలులతో కూడిన తుఫాన్ బీభత్సం సృష్టించింది. ఈ దుర్ఘటనలో రైతు లావుడే దేవాజీ సాగుచేసిన మూడు ఎకరాల మొక్కజొన్న పంట పూర్తిగా నేలకూలిపోయింది. కోతకు సిద్ధంగా ఉన్న పంట ఒక్కసారిగా నేలరాలిపోవడం చూసి రైతు కన్నీరు మున్నీరయ్యాడు. మొక్కజొన్నతోపాటు వరి పంట కూడా దెబ్బతిన్నది. పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించిన స్థానిక రైతులు, గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ అధికారులు తక్షణమే స్పందించి రైతుకు సాయం అందించాలని కోరారు.



## 'అభ్యంతరాలు ఉంటే తెలపాలి'

**మంచిర్యాల, మార్చి 22 (ప్రభాత సమాచారం)**
జాతీయ ఆరోగ్య మిషన్‌లో ఒప్పంద ప్రాతిపదికన జిల్లాలోని ఎంఎంయు. యూనిట్ నందు ఖాళీగా ఉన్న పోస్టుల ప్రొవిసొనల్ జాబితాను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నందు, జిల్లా అధికారిక బెడ్‌సైట్ mancherial.telangana.gov.inలో ప్రదర్శించడం జరిగిందని, ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే అభ్యర్థులు తమ అభ్యంతరాలను ఈ నెల 24వ తేదీ ఉదయం 10.30 గంటల నుండి 25వ తేదీ సాయంత్రం 5గంటలలోపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సమర్పించాలని డీఎంఅండ్‌హెచ్‌ఓ తెలిపారు.

# రైతులను అధికారులు ఇబ్బంది పెట్టొద్దు

## మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప



**బెజ్జూర్, మార్చి 22 (ప్రభాత సమాచారం)**
సిర్పూర్ నియోజకవర్గంలోని పోడు రైతులను అటవీ శాఖ అధికారులు ఇబ్బంది పెట్టవద్దని మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. శనివారం మండల కేంద్రంలో రైతులతో కలిసి అటవీశాఖ కార్యాలయంలో అధికారులతో మాట్లాడారు. రిజర్వుడ్ ఫారెస్ట్‌లోని పలు గ్రామాలలో ఇండ్ల వద్ద కేవలం తాగునీటి కోసం బోర్లు వేసుకోవడానికి అటవీశాఖ అధికారులు అడ్డుకుంటున్నారని, దీంతో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని ఇది మంచి పద్ధతి కాదని అధికారులకు సూచించారు. అదేవిధంగా గతంలో పంటలు వేసి సాగుచేసిన పోడు భూముల్లో పత్తి కట్టలు తీయకూడదని అటవీ శాఖ అధికారులు రైతులను ఇబ్బందులకు గురి చేయడం సమంజసం కాదన్నారు. గత సంవత్సరం సాగు చేసిన పోడు భూముల్లో రైతులు ట్రాక్టర్లను వాడకుండా చేతులతో పత్తి కట్టెలు తీసి మళ్లీ సాగు చేసుకునేందుకు సహకరించాలని అధికారులకు సూచించారు. 40 ఏళ్లుగా నివాసముంటున్న ఇండ్లలో తాగునీటి కోసం బోర్లు వేసుకోవడం, 40 సంవత్సరాలు సాగులో ఉన్న పోడు భూములను సాగు చేసుకునేందుకు రైతులకు సహకరించాలని అటవీశాఖ పోలీస్ శాఖ అధికారులను కోరారు. సాధారణ పేదరైతు ఐదు నుండి 10 ఎకరాల పోడు భూములు సాగు చేసుకునే ఆర్థిక స్తోమత ఉంటుందని అంతకంటే ఎక్కువ పోడు భూమి సాగు చేసి అమ్ముకునే దళారుల వద్ద నుండి అటవీశాఖ అధికారులు అటవీ భూమిని స్వాధీనం చేసుకుని మొక్కలు నాటాలని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అందుకు తాము కూడా సహకరిస్తామని సూచించారు. దర్గపల్లి ఇటికలపాడులో పోడు భూమి ఎక్కువ కోట్టు కుంటే నేనే అధికారులకు చెప్పి కట్టడి చేయడం జరిగిందని, అటవీ రక్షణకు అధికారులకు తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయన్నారు. కొత్తగా పోడు వ్యవసాయం చేసినట్లయితే అట్టి రైతులపై పిడి యాక్ట్ కేసులు పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అందుకు తాము అభ్యంతరం వ్యక్తం చేయమన్నారు. రైతులను అమాయక ప్రజలను అటవీశాఖ అధికారులు ఇబ్బందులకు గురిచేయవద్దని అటవీశాఖ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ, పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.




## నీటి వృథాను అరికట్టాలి

**సిరికొండ, మార్చి 22 (ప్రభాత సమాచారం)**
సిరికొండ మండలం జాకీర్ గూడ గిరిజన గ్రామంలో శనివారం జల దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యవసాయ పొలాల్లో రైతులు నీటి వృథాను అరికట్టినప్పుడు మాత్రమే భవిష్యత్ తరాలకు భూగర్భ జలాలను అందించిన వారమవుతాయని గ్రౌండ్ వాటర్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీవల్లి అన్నారు. భూగర్భ జలాల పరిరక్షణ కోసం రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో జాకీర్ గూడ పటేల్ భీమ్రావు, జంగు, సెక్రటరీ పాండు, నాలుగు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. అనంతరం వారికి నీటి బిందెలు పంపిణీ చేశారు.

## పాలీ హౌస్ ఫీల్డ్ విజిట్ చేసిన అగ్రికల్చర్ విద్యార్థులు

**ఆదిలాబాద్, మార్చి 22 (ప్రభాత సమాచారం)**
బీఎస్సీ అగ్రికల్చర్ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రాక్టికల్ కోర్స్‌లో భాగంగా పాలీ హౌస్ ఫీల్డ్ విజిట్ కార్యక్రమంను శనివారం చేపట్టారు. మావలలోని శ్రీకాంత్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి రైతుల పాలీ హౌస్‌ను సందర్శించి విద్యార్థులకు పాలీ హౌస్ టెక్నాలజీ ప్రాముఖ్యతకు తెలుసుకున్నారు. పాలీహౌస్ నిర్మాణ విధానం, వాతావరణ నియంత్రణ, పంటల సాగు పద్ధతులు, సాంకేతికత ద్వారా లభించే వాణిజ్య ప్రయోజనాల గురించి విద్యార్థులకు వివరించారు.



# మాస్ కాపీయింగ్ లేకుండా పరీక్షలు రాయాలి





**ఆదిలాబాద్, మార్చి 22 (ప్రభాత సమాచారం)**
పదవ తరగతి వార్షిక పరీక్షలు రాస్తున్న విద్యార్థులు మాస్ కాపీయింగ్‌కు తావు లేకుండా కష్టపడి చదివి పరీక్షలు రాయాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. 21న పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కాగా రెండవ రోజు శనివారం కలెక్టర్ ఆదిలాబాద్ రూరల్ మండలంలోని యాపలగూడ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షల కేంద్రాన్ని తనిఖీ చేశారు. తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులను పరిశీలించిన ఆయన ఎటువంటి మాస్ కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా పరీక్షలు రాయాలన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్లో జరుగుతున్న పదవ తరగతి పరీక్షలను పరిశీలించిన ఆయన పరీక్ష కేంద్రంలో అన్ని వసతులు అందుబాటులో ఉండాలని నిర్వాహకులకు సూచించారు.

# గంజాయి, మత్తు పదార్థాలను అరికట్టాలి





ఇచ్చోడ, మార్చి 22 (ప్రభాత సమాచారం) దాబాలలో అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి పెట్టాలని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. శనివారం ఇచ్చోడ, నేరడిగొం, సిరికొండ మండలాల పోలీస్ స్టేషన్లను ఎస్పీ సందర్శించారు. పోలీస్ స్టేషన్‌లో కేసుల వివరాలను తెలుసుకున్నారు. మండలాల పరిధిలో జాతీయ రహదారి. ఉన్నందున ఎలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాల న్నారు. మండలాల పరిధిలో ఎలాంటి మత్తు పదార్థాలను, పంట చేనుల్లో గంజాయి పండించడం లాంటి చర్యలు చేపట్టకుండా క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టి చైతన్య పర్చల న్నారు. ఆదివాసీ ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించాల న్నారు. స్టేషన్ల పరిధిలో రికార్డులను ఎప్పటికప్పుడు నవీక రిస్తూ ఎలాంటి పెండెంగ్ లేకుండా ఉండాలని సూచిం చారు. శాంతి భద్రతల పరిరక్షణ ప్రతీ ఒక్క పోలీసు బాధ్యతగా మ రింత ఉత్సాహంగా పనిచేయాలన్నారు. దీర్ఘకాలికంగా పెం డింగ్‌లో ఉన్న కేసులపై చార్జీషీట్ దాఖలు చేసి బాధితులకు సత్వర న్యాయం అదే విధంగా కృషి చేయాలన్నారు. ప్రజలకు ప్రతీ ఒక్క పోలీసు అధికారి సకాలంలో నాణ్యమైన సేవలను అందించినప్పుడే పోలీసు వ్యవస్థ యొక్క కీర్తి ప్రతిష్టను పెం పొందించబడతాయన్నారు. పోలీసు సిబ్బంది నిబద్ధతతో విధు లను నిర్వర్తించాలని అప్పుడే ప్రజలకు పోలీసుల మీద నమ్మ కం పెరుగుతుందన్నారు. ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసుకో వాలన్నారు, ట్రాఫిక్ సమస్యలపై అధికారులను అడిగి తెలుసు కుని శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అదే విధం గా మహిళల సమస్యలపై త్వరితగతిన స్పందిస్తూ పరిష్కా రానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్, సీఐ భీమేష్, ఎస్సైలు తిరుపతి, శ్రీకాం త్, శివరాం ప్రసాద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

- దాబాలలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట
- మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు..
- రోడ్డు ప్రమాదాలకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి
- ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్
- ఇచ్చోడ, నేరడిగొండ, సిరికొండ పోలీస్ స్టేషన్ల తనిఖీ



## నీటి వనరులను సంరక్షించాలి

బేల, మార్చి 22 (ప్రభాత సమాచారం) సకల జీవరాసులకు ప్రాణధారమైన నీటిని వాడుతూ భవిష్యత్ తరాల కోసం నీటిని సంరక్షించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బాలవికాస సంస్థ జిల్లా ప్రతి నిధి నరేందర్ అన్నారు. ప్రపంచ నీటి దినోత్సవం పు రస్కరించుకుని బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో బేల మం డలం సిర్సన్న ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. భూగర్భ జల పరిరక్షణ ప్రజలందరి తక్షణ కర్తవ్యం అని తెలిపారు. నీటి పొదుపు, సంర క్షణ, నీటి లెక్కింపు, ఇంకుడు గుంతలు,పంటల సాగు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో ఊరూరా నీటి ప్లాంట్లను ఏర్పాటు చేసి శుద్ధ జలాలను అందిస్తున్నమన్నారు.

## గోధుమ పంట కుప్పకు
## నిప్పుపెట్టిన దుండగులు



ముథోల్, మార్చి 22 (ప్రభాత సమాచారం) భైంసా మండలం సిద్దూర్ గ్రామ శివారులో రైతు జా దవ్ మారుతి పాటిల్ పండించిన గోధుమ పంట కుప్ప కు శనివారం గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట పూర్తిగా దగ్ధమైంది. పంటకు నిప్పు పెట్టడంతో రూ.30,000 మేరకు నష్టం వాటిల్లిందని బాధిత రైతు పేర్కొన్నారు. ఘటనపై తక్షణమే దర్యాప్తు చేసి బాధ్యులను పట్టుకొని కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

## రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు



నర్సాపూర్, మార్చి 22 (ప్రభాత సమాచారం) నర్సాపూర్ మండలంలోని అర్లీ (కె) గ్రామంలో పంట చేనులకు వెళ్లడానికి రోడ్డు సరిగ్గా లేని విషయాన్ని మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. సమస్యను జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సీతక్క దృష్టికి తీసు కెళ్లగా రూ. 2 లక్షల మొరం రోడ్డుకు మంజూరు చేశా రు. రైతుల సమస్యను పరిష్కరించేందుకు సకాలంలో స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క, మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## పీఎంపీలకు శిక్షణ అందించాలి

ముథోల్, మార్చి 22 (ప్రభాత సమాచారం) గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు తక్కువ ధరకే ప్రథమ చికిత్సలు చేస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీలకు శిక్షణ అం దించి ఉపాధి కల్పించాలని శనివారం వైద్యుల సంక్షేమ సంఘం భైంసా డివిజన్ అధ్యక్షుడు మోహన్ అన్నారు. ప్రభుత్వం ఆర్ఎంపీలకు గుర్తింపునిస్తామని మేనిఫెస్టో పేర్కొన్నట్లు ఆయన గుర్తు చేశారు.

# గోసంగిలకు రిజర్వేషన్లు కల్పించాలి

రాష్ట్ర అధ్యక్షుడు సాయిచరణ్



ఖానాపూర్, మార్చి 22 (ప్రభాత సమాచారం) గోసంగిలకు రిజర్వేషన్లు కల్పించాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాయిచరణ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2011లో జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందడంతో గోసంగి కులస్తులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. నిర్మల్ జిల్లా ఖానా పూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం గోసంగి జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడిగా దాసరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కుచంపల్లి త్రివేందర్, అధికార ప్రతినిధిగా కత్తెరపాక శ్రీధర్, ప్రచార కార్యదర్శిగా దాసరి నాగరాజు, సంయుక్త కార్యదర్శి రాకేష్, మునుగురి గణేష్, రాజేశ్వర్, తిరుపతి, గంగరాజంల ను ఎన్నుకున్నారు. గోసంగి కుల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ ఐక్యతగా ఉండి హక్కులు సాధించుకోవాలని జిల్లా నూతన అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ కోరారు. గోసంగి కుల గణన ప్ర కారం లెక్కలు చేయించి ప్రభుత్వానికి నివేదించడంతో పాటు రిజర్వేషన్లు సాధించుకునే దిశగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే పలు జిల్లాల్లో గోసంగి కుల సభ్యులు వెనుకబడి ఉన్నారని, రిజర్వేషన్లు సాధించి ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ముందుకు నడవాలని సూచించారు. రానున్న రోజుల్లో మండల, జిల్లా స్థాయి కార్యవర్గాలను ఏర్పాటు చేసి గోసంగి కుల సంఘం బలోపేతానికి కృషి చేయా లని కోరారు. అనంతరం నూతనంగా ఎన్నికైన జిల్లా కార్య వర్గ సభ్యులను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేష్, ఉపాధ్యక్షుడు రవీందర్, కోశాధికారి రమేష్, అధికార ప్రతినిధి తిరుపతి, ఖానాపూర్, కడెం, దస్తురాబాద్ మండ లాల కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్వీ నాయకుల అరెస్టు



కోటపల్లి, మార్చి 22 (ప్రభాత సమాచారం) పోలీస్ వ్యవస్థను అడ్డం పెట్టుకొని ప్రభుత్వ పాలన కొన సాగించలేరని బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి మారిశెట్టి విద్యాసాగర్ అన్నారు. బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి సందర్భంగా పోలీసులు బీఆర్ఎస్వీ నాయ కులు మారిశెట్టి విద్యాసాగర్, అసంపల్లి అనిల్, బాపు నాయక్‌లను ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ చేపట్టే ఆందోళన కార్యక్రమాలకు జడిసి రేవంత్ రెడ్డి ప్రభు త్వం ఆగమాగం అవుతూ బీఆర్ఎస్ నాయకులను అక్ర మంగా అరెస్టులు చేస్తుందని ఆరోపించారు. సంవత్స రానికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి కేవలం 12 వేలు ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేశారని విమర్శిం చారు. విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు ఇస్తామని చెప్పి మోసం చేశారన్నారు. విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు, ఫీజు రియింబర్స్‌మెంట్ ఇవ్వలేదని పేర్కొన్నారు. రేవంత్ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు.

# బీసీల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యం



మందమర్రి, మార్చి 22 (ప్రభాత సమాచారం) బీసీ ల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యమని, దీని కో సం బీసీలంతా ఒక్కతాటిపైకి రావాలని బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూ దన్ తెలిపారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామ గ్రామాన సంస్థగత నిర్మాణం చేసి బీసీలకు ఉద్యమ పోరాటం బలోపేతం చేస్తామని తెలిపారు. జనాభా నిష్పత్తి ప్రకారం 60శాతంగా ఉన్న బీసీలకు రాజ్యాధి కారం రాకుండా అణిచి వేస్తున్నారని తెలిపారు. ఆయా పార్టీల్లో పని చేస్తున్న బీసీలందరూ రానున్న రోజుల్లో రాజకీ య పదవుల కోసం తప్పనిసరిగా కదం తొక్కాలన్నారు. బీసీ ఆజాది ఫెడరేషన్ బలోపేతంలో భాగంగా కమిటీ లు వేస్తు న్నామని తెలిపారు. బీసీలు ఐక్యమైతేనే హక్కులను సాధించు కోగలమన్నారు. సమావేశంలో అధికార ప్రతినిధి సాగర్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి లక్ష్మణ్‌రావు, గజవెల్లి మనో హర్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు చిలు కమర్రి శ్రీనివాస్, జిల్లా అధ్య క్షుడు భాస్కర్ పాల్గొన్నారు. ఫబీసీ ఆజాది ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడిగా మందమర్రికి చెందిన కుడికాల భాస్కర్ నియమి తులయ్యారు. ఈ మేరకు ఆయనను నియ మిస్తూ శనివారం బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్ నియామకపత్రం అందజేశారు.

## రాజీవ్ వికాస్ పథకానికి
## 4 లక్షల మంది దూరం

నార్నూర్, మార్చి 22 (ప్రభాత సమాచారం) రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాజీవ్ వికాసం పథ కానికి 4 లక్షల మంది యువత దూరమయ్యారని నా ర్నూర్ భాజపా అధ్యక్షుడు భిక్కు రాథోడ్ ఆరోపించారు. శనివారం ఆయన నోటీసు బోర్డుతో నిరసన తెలిపారు. పేద, మధ్య తరగతి ప్రజలకు యుద్ధ ప్రాతిపదికన రేషన్ కార్డు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్డుల్లో ఉన్న అభ్యర్థుల పేర్లను ప్రభుత్వం తొలగిం చిందని, ఈ పథకం యువతకా లేక కాంగ్రెస్ యువ నాయకులకా అని ఆయన మండిపడ్డారు.

# ప్రతీ గ్రామానికి భగీరథ ద్వారా నీటిని అందించాలి



## జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్, మార్చి 22 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని మారుమూల గ్రామాలకు మిషన్ భగీరథ ద్వారా శుద్ధమైన తాగునీటిని అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం ఆసిఫాబాద్ మండలం తుంపెల్లి గ్రామంలో మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి జరుగుతున్న నీటి సరఫరా ప్రక్రియను అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, మిషన్ భగీరథ ఇంజనీర్లు, పంచాయతీ కార్యదర్శులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీ ఇంటికి నీరు అందుతున్న సమయం, రోజు వివరాలను కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైనా భగీరథ పథకం పైప్‌లైన్లు లీకేజీ ఉన్నట్లయితే వెంటనే మరమ్మతులు చేపట్టి నీటి సరఫరాను పునరుద్ధరించే విధంగా మిషన్ భగీరథ పథకం ఇంజనీర్లు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పని చేయాలన్నారు. మిషన్ భగీరథ నీటిని పరిశీలించి పథకం ద్వారా ప్రతీ గ్రామానికి శుద్ధజలం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వేసవేవి కాలం దృష్ట్యా బావులు, బోరు బావులలో నీరు అడుగంటి పోయే అవకాశం ఉన్నందున ప్రజలు మిషన్ భగీరథ నీటిని వినియోగించుకోవాలని, పథకం ద్వారా సురక్షితమైన తాగునీటిని అందించడం జరుగుతుందని, ఎలాంటి అపోహలు, ఇబ్బం దులు లేకుండా నీటిని తాగవచ్చన్నారు. భగీరథ నీటిపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా బావులు, బోరుబావులలో నీరు ఇంకినట్లయితే ట్యాంకర్లు, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటిని సరఫరా చేయాలని అధికారులకు సూచించారు. గ్రామంలోని ఓహెచ్ఆర్ ట్యాంకులను ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయాలన్నారు. గ్రామంలో ఎవరైనా మరుగుదొడ్ల కోసం దరఖాస్తు చేసుకున్నట్లయితే వెంటనే పరిశీలించి నిబంధనల ప్రకారం మంజూరుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, మిషన్ భగీరథ ఇంజనీర్లు, పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పోషకాహారంపై అవగాహన

**మంచిర్యాల, మార్చి 22 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల పట్టణంలోని ఏసీసీ-3 అంగన్ వాడీ కేంద్రంలో శనివారం పోషకాహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ రమాదేవి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. రక్తహీనత నివారణకు గర్భిణీలు కూరగాయలతో కూడిన ఆహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్ ఎన్. పద్మ, ఏఎన్ఎం నాగలక్ష్మి పాల్గొన్నారు.

## అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ



**దండేపల్లి, మార్చి 22 (ప్రభాత సమాచారం)**

అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దండేపల్లి మండల కేంద్రానికి చెందిన వేమునురి మొగిలికి శనివారం దండేపల్లి అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు 25 కేజీల బియ్యంను పంపిణీ చేశారు. మొగిలి కి గతంలో కాలు విరగడంతో తీవ్ర అనారోగ్య సమస్యలతో మంచానికే పరిమితం కావడంతో అనారోగ్య సమస్యతో బాధ పాడుతుండడంతో అమ్మ ఫౌండేషన్ వారు అండగా నిలిచారు.

## గుండె పోటుతో ఆర్ఎంపీ వైద్యుడి మృతి

**కుభీర్, మార్చి 22 (ప్రభాత సమాచారం)**



మండలంలోని పార్డి (బి) గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు పోతన్న శనివారం ఉదయం గుండె పోటుతో మృతి చెందడం జరిగింది. గ్రామస్తులు కుటుంబ సభ్యులు తెలపిన వివరాల ప్రకారం పోతన్న అనే ఆర్ఎంపీ వైద్యుడు ఉదయం గ్రామంలో ఉన్న ప్రజలకు వైద్య సేవలు అందించి తిరిగి ఇంటికి వచ్చారు ఇంట్లో కుటుంబ సభ్యులు తన కుమారుడి వివాహం కొరకు నూతన వస్త్రాలు కొనుగోళ్లు చేసేందుకు హైదరాబాద్‌కు వెళ్లారు. దీంతో ఆయన ఒక్కరే ఇంటి వద్ద ఉన్నారు. దీంతో ఒక్కసారిగా గుండె పోటు రావడంతో కుప్పకూలిపోయాడు. అదే క్రమంలో పోతన్న తల్లి కుమారుడి కొరకు భోజనం తీసుకువచ్చి చూసే సరికి కుర్చీలో పోతన్న కింద పడిపోవడంతో చుట్టూ పక్కల వారికి తెల్పడంతో భైంసా అస్పత్రికి తరలించగా వైద్యులు మృతి చెందినట్లు తెలిపారు. పోతన్న మృతి చెందిన విషయం తెలుసుకున్న గ్రామస్తులు కంటితడి పెట్టారు.

## ఆదిలాబాద్‌లో రోడ్డు ప్రమాదం

**ఆదిలాబాద్, మార్చి 22 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లాలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనతో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. మావల సమీపంలో జాతీయ రహదారిపై బైక్, లారీ, కారు ఒక దానికొకటి ఢీకొన్నాయి. వారిని రిమ్స్‌కు తరలించారు.

## బడ్జెట్‌లో విద్యా రంగానికి అన్యాయం



**చెన్నూర్, మార్చి 22 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర బడ్జెట్‌లో రేవంత్ రెడ్డి సర్కార్ విద్యా రంగానికి తీవ్ర అన్యాయం చేసిందని చెన్నూర్ బీఆర్ఎస్వీ టౌన్ అధ్యక్షుడు నాయబ్ ఖాన్ ఆరోపించారు. అసెంబ్లీ ముట్టడి పిలుపులో భాగంగా చెన్నూర్ పోలీసులు పట్టణ బీఆర్ఎస్వీ నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా నాయబ్‌ఖాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగానికి బడ్జెట్‌లో 15 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో కేవలం 7.53 శాతమే కేటాయించి విద్యారంగాన్ని ప్రభుత్వం ఎంతగా నిర్లక్ష్యం చేస్తుందో అర్థమవుతుందని ఆరోపించారు. ఇప్పటికే రాష్ట్రంలో దాదాపు రూ 8వేల కోట్లు విద్యార్థులకు బకాయిలు చెల్లించాల్సి ఉందని పేర్కొన్నారు. ఉపాధ్యక్షులు ప్రశాంత్ కుమార్, తిరుపతి, సురేష్, కమటం మనోహర్, రెవెల్లి రాజు పాల్గొన్నారు.

## మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం

**ముథోల్, మార్చి 22 (ప్రభాత సమాచారం)**

అసెంబ్లీలో ఎస్సీల వర్గీకరణ బిల్లును ఆమోదించినందుకు బాబు జగ్జీవన్ రామ్, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు ఎమ్మార్పీఎస్, మోచి సంఘం ఆధ్వర్యంలో శనివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ సాధించేందుకు మందకృష్ణ మాదిగ అహర్నిశలు కృషి చేశారని పేర్కొన్నారు. వర్గీకరణ సాధనలో ఆత్మ బలిదానాలు చేసిన అమరుల ఆశయ సాధనకు ముందుకెళ్తామని తెలిపారు.



## విద్యారంగంలో జిల్లాను అగ్రగామిగా నిలుపుదాం



**దండేపల్లి, మార్చి 22 (ప్రభాత సమాచారం)**

విద్యారంగంలో జిల్లాను దేశంలోనే అగ్రగామిగా నిలుపుదామని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అన్నారు. పటణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న తెలంగాణ క్షేత్రాలు, అక్షరదర్శనం రెండో రోజు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యా ల 30 ఏళ్లలో వెనుకబడి ఉందన్నారు. మం చిర్యాలను విద్యా, సాంకేతిక రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా నిలుపుతామన్నారు. ఆయనతో పాటు తాజా మాజీ ప్రజాప్రతినిధులు, ప్రిన్సిపాల్ చక్రపాణి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## వేణుగోపాలస్వామిని తాకిన సూర్య కిరణాలు

**లక్ష్మణచాంద, మార్చి 22 (ప్రభాత సమాచారం)**

దక్షిణ భారత దేశంలోనే అష్ట భుజాలు కలిగిన ఏకైక ఆలయమైన శ్రీఅష్టభుజ వేణుగోపాల స్వామి ఆలయంలో శనివారం అద్భుతం ఆవిష్కృతమైంది. స్వామి వారి పాదాలను ఉదయం 6.40 గటంలకు సూర్యకిరణాలు తాకాయి. ఈ సందర్భంగా పూజారి రమేశ్ చారి మాట్లాడుతూ ఏటా అక్టోబర్‌లో ఒకసారి, మార్చిలో మరో సారి సూర్యకిరణాలు మూలవిరాట్‌పై పడతాయని తెలిపారు.

## రైస్‌మిల్లులో విజిలెన్స్ తనిఖీలు

**ఖానాపూర్, మార్చి 22 (ప్రభాత సమాచారం)**

మండలంలోని సత్తెనపల్లి పంచాయతీ పరిధి రాంరెడ్డి పల్లె గ్రామంలోని ఏఆర్ఎస్ ఇండస్ట్రీయల్ రైసెల్పై స్టేట్ విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులతోపాటు స్పెషల్ టాస్క్ ఫోర్స్ బృందం ఆధ్వర్యంలో రెండు రోజుల క్రితం తనిఖీలు చేశారు. ఈ విషయం శనివారం వెలుగు చూసింది. గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు తనిఖీలు చేపట్టిన అధికారులు ఈ తనిఖీల్లో కోట్ల రూపాయల విలువ చేసే సుమారు 12,202 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం లెక్క తేలనట్లు గుర్తించారు. రబీ సీజన్ 2022-23, 2023-24 సంవత్సరాలకుగానూ కేటాయించిన ధాన్యంలో తేడాలు వచ్చినట్లు తెలిసింది. మిల్లులపై కేసు నమోదు చేయాలని ఆదేశించినట్లు సమాచారం. అయితే తనిఖీల విషయం అధికారులు గోప్యంగా ఉంచడం అనుమానాలకు తావిస్తోంది.

# ట్రిపుల్ ఐటీలో కొనసాగుతున్న టెక్ ఫెస్ట్



**ముథోల్, మార్చి 22 (ప్రభాత సమాచారం)**

విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచేందుకు బాసర ట్రిపుల్ ఐటీలో నిర్వహిస్తున్న టెక్ ఫెస్ట్ రెండో రోజు శనివారం కొనసాగింది. ముఖ్య అతిథులు ఇన్చార్జి వీసీ ప్రొఫెసర్ ఎ. గోవర్ధన్, ఓఎస్డ్ ప్రొఫెసర్ మురళీధరన్, ఏవో రణధీర్సాగి, అసోసియేట్ డీన్స్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ ప్రాజెక్టులను సందర్శించారు. విద్యార్థుల సృజనను అభినందించారు. ప్రాజెక్టుల్లో 'పిజోఎలక్ట్రిక్ ఎఫెక్ట్ ద్వారా ఎలక్ట్రికల్ ఎనర్జీ హార్వెస్టింగ్' అనే ప్రాజెక్ట్, మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజినీరింగ్ విభాగం ప్రదర్శించింది. ఈ ప్రాజెక్ట్ మెకానికల్ కంపనాల నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే పిజోఎలక్ట్రిక్ పదార్థాల ప్రాథమిక అన్వయాన్ని చూపించింది. ఇక ఈసీఈ విభాగ విద్యార్థులు రూపొందించిన 'యాంటీ సూసైడ్ ఫ్యాన్' ఆకట్టుకుంది. ఇది ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోకుండా నివారిస్తుంది. ఈ పరికరం సైలింగ్ ఫ్యాన్పై అనూహ్యమైన భారం లేదా అనుమానాస్పద రకమైన లోడ్లను గుర్తిస్తుంది. తద్వారా ఆత్మహత్యను నిరోధిస్తుందని విద్యార్థులు తెలిపారు.

# ఉగాది నుంచే.. సన్నాలు

- ముహూర్తం ఫిక్స్ చేసిన సర్కార్
- రేషన్ వినియోగదారులకు ఉగాది కానుక
- ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి
- వచ్చే నెల నుంచి సన్న బియ్యం పంపిణీ

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**

ఇన్నాళ్లుగా ఊరిస్తున్న సన్నాలు ఇప్పుడు సంచిలోకి రానున్నాయి. ఎన్నికల హామీలో భాగంగా హస్తం సర్కార్ ఇచ్చిన మాట నిలుపుకునే ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి. ఇగో ఇస్తాం... అగో ఇస్తాం.. అన్నట్టుగా పలుమార్లు వాయిదాలు పడి, ప్రజలకు నిరాశ మిగిల్చిన సన్న రేషన్ బియ్యం పంపిణీ ఇప్పుడు ఎట్టకేలకు కార్యరూపం దాల్చేందుకు ఉవ్విళ్లూరుతోంది. ప్రజాపంపిణీ వ్యవస్థలో దొడ్డు బియ్యానికి గుడ్ బై చెప్పి లబ్ధిదారులకు సన్నాలు ఇవ్వబోతున్నట్టు మంత్రి ఉత్తమ్ ప్రకటనతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. గతంలో మాదిరిగా మాట తప్పకుండా పకడ్బందీగా పంపిణీకి సిద్ధమయ్యామని ఆయన చెప్పడంతో అంతా సంబురపడుతున్నారు. షడ్రుచుల పండుగ వేళ సన్నాల పంపిణీ వార్త ఇప్పుడు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ముందే పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చింది. హుజూర్‌నగర్ వేదికగా సర్కార్ సన్నబియ్యం ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నట్టు.. ముఖ్యమంత్రి చేతుల మీదుగా కార్యక్రమం ప్రారంభించడానికి సన్నద్ధమవుతున్నట్టు మంత్రి చెప్పారు. అదే రోజు రాష్ట్రవ్యాప్తంగా సన్నబియ్యం పంపిణీ అధికారికంగా ప్రారంభంకానుంది. రేషన్ వినియోగదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఉగాది కానుకగా రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేసేందుకు శ్రీకారం చుడుతోంది. ఈ నెల 30 ఉగాది పండుగ రోజున ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఆ తర్వాత ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి అన్ని రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయనున్నారు. రేషన్ కార్డులు కలిగిన కుటుంబాలకు 6కిలోల చొప్పున సన్న బియ్యాన్ని ప్రభుత్వం కేటాయించింది. ఈ నెలా ఖరు వరకు జిల్లాలోని ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్‌లో గల పౌరసరఫరాల శాఖ ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి అన్ని రేషన్ షాపులకు సన్న బియ్యం సరఫరా చేయనున్నారు.

**పక్క దారి పడుతున్న దొడ్డు బియ్యం...**

రేషన్ షాపుల ద్వారా ఇస్తున్న దొడ్డు రకం బియ్యం చాలా వరకు పక్కదారి పడుతున్నాయి. ఆ బియ్యాన్ని కేవలం 40 శాతం మంది ప్రజలే తింటుండగా, మిగతా వినియోగదారులు రేషన్ డీలర్లకు 10 నుంచి 12 రూపాయలకు కిలో చొప్పున విక్రయిస్తున్నారు. మరికొందరు వ్యాపారులు, సంచారజాతులకు చెందిన వారికి కిలో12 నుంచి 15 రూపాయలకు విక్రయిస్తున్నారు. ఈ బియ్యం అటు, ఇటు తిరిగి రీసైక్లింగ్ అయి రేషన్ షాపులకే చేరుకుంటున్నాయి. మరికొంత మంది పెద్ద ఎత్తున మహారాష్ట్ర, ఇతర రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా సంబంధిత శాఖాధికారులు ఎన్ని కేసులు పెట్టినా, ఎంత నిఘా పెట్టినా అక్రమ దందాకు అడ్డుకట్ట పడ లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల కడుపు నింపేందుకు కోట్ల రూపాయలు వెచ్చించి బలవర్థకమైన ఫోర్టిఫైడ్ రైస్ ఇచ్చినా వాటిని తినేందుకు మెజార్టీ ప్రజలు ఇష్ట పడడం లేదు. సన్న బియ్యం ఇస్తేనే అందరు వినియోగదారులు సద్వినియోగం చేసుకుంటారని భావించిన కాంగ్రెస్ పార్టీ రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇస్తామని ప్రకటించింది. ఆ మేరకు వచ్చే నెల నుంచి శ్రీకారం చుడుతున్నది.

**నెరవేరనున్న ఎన్నికల హామీ...**

ఏడాది క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం ఇస్తామని హామీ ఇవ్వడమే గాకుండా మేనిఫెస్టోలో కూడా పేర్కొన్నారు. ఆ మేరకు ప్రభుత్వం సన్న బియ్యం సేకరించేందుకు రాష్ట్రంలో గడిచిన వానా కాలం సీజన్‌లో సన్నరకం వరి ధాన్యం సాగును ప్రభుత్వం ప్రోత్సహించింది. సన్న రకం వరి పంటను పండించే రైతులకు క్వింటాలు ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తామని ప్రకటించింది. దీంతో జిల్లాలో 80 శాతం వరకు సన్న రకం వరి పంటనే రైతులు సాగు చేశారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా కూడా 40 శాతం వరకు సన్న రకం వరి పంటనే రైతులు సాగు చేశారు. డిసెంబర్ నెలాఖరు వరకే కొనుగోళ్లు పూర్తయినప్పటికీ, ఆ వెంటనే మర ఆడించిన బియ్యం పంపిణీ చేయలేదు. అవి కొత్త బియ్యం కావడంతో అన్నం మెత్తగా అవుతుందని జనవరి నెలలో సన్న బియ్యం పంపిణీని నిలిపివేశారు. మూడు మాసాల పాటు బియ్యం మగ్గిన తర్వాత ఉగాది కానుకగా సన్న బియ్యం పంపిణీని ఆరంభిస్తున్నారు. మెజార్టీ వినియోగదారులు తప్పని సరిగా సన్న బియ్యం తీసుకువెళ్లి సద్వినియోగం చేసుకునే అవకాశాలున్నాయి. సన్న బియ్యం పంపిణీతో అక్రమ వ్యాపారులకు అడ్డుకట్ట పడనున్నది.



## మూడు ఇళ్లలో చోరీ
# నిందితుడి అరెస్టు

**కాగజ్‌నగర్, మార్చి 22 (ప్రభాత సమాచారం)**

మూడు ఇళ్లలో చోరీ చేసిన నిందితుడిని అరెస్ట్ చేసినట్లు సీఐ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. పట్టణంలోని బాలాజీ నగర్‌లో కొన్ని రోజుల క్రితం మూడు ఇళ్లలో చోరీ జరిగింది. కేసు నమోదు చేసి సీసీ కెమెరాల ఆధారంగా ప్రదీప్ అనే నిందితుడిని పట్టుకున్నమన్నారు. నిందితుడి వద్ద నుంచి 86.6గ్రాముల బంగారు ఆభరణాలు, కారు, సెల్ ఫోన్, రూ.12 వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు.

## పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలి



**ఆసిఫాబాద్, మార్చి 22 (ప్రభాత సమాచారం)**

ఆసిఫాబాద్ మున్సిపల్ కేంద్రానికి మారుమూల గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో ఇతర అవసరాల రీత్యా రావడం జరుగుతుంది. అందుకని పబ్లిక్ టాయిలెట్స్ ప్రజలకి అందుబాటులో ఉండే విధంగా నిర్మించాలని మున్సిపల్ కమిషనర్ భుజంగరావు కి డివైఎఫ్ఐ టిఏజిఎస్ సంఘాల ఆధ్వర్యంలో శనివారం వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గెడం టికానంద్, కార్తీక్, టిఏజిఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలశ్రీ పాల్గొన్నారు.

## 48వ సంవత్సర సప్తహ వేడుకలు



**ఇచ్చోడ, మార్చి 22 (ప్రభాత సమాచారం)**

ఇచ్చోడ మండలం దాబా గ్రామంలో శనివారం ఆంజనేయస్వామి ఆలయంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేసి 48వ సంవత్సర సప్తహ వేడుకలను గ్రామస్థులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతిరోజు జ్ఞానేశ్వరి పారాయణం, ఆధ్యాత్మిక ప్రవచనాలు, భజనలు జరుగుతాయని పేర్కొన్నారు. ఏడు రోజులు వివిధ గ్రామాల మహరాజుచే ప్రత్యేకంగా కీర్తన్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్, శేషేరావ్, మాజీ సర్పంచ్ రామ్రావ్, అశోక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై శిక్షణ

**నిర్మల్, మార్చి 22 (ప్రభాత సమాచారం)**

న్యాక్, హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియంలో మేసీలకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమం శనివారం కూడా కొనసాగింది. మోడల్ ఇందిరమ్మ ఇల్లు నమూనాని మేస్త్రలకు చూపించారు. శిక్షణ కేంద్రాన్ని హౌసింగ్ పీడీకే రాజేశ్వర్, డీఈ గంగాధర్ సందర్శించారు. ఇళ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు.

# బాసర వేదపాఠశాల విద్యార్థిపై దాడి

- బైంసాలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స
- గోప్యంగా ఉంచిన వేద పాఠశాల యాజమాన్యం
- వేద పాఠశాలను సందర్శించిన ఎస్పీ, ఏఎస్పీ

**ముథోల్, మార్చి 22 (ప్రభాత సమాచారం)**

సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాసరలోని శ్రీ వేదభారతి పీఠం వేద విద్య పాఠశాలలో వేదం చదువుతున్న విద్యార్థి లోహిత్ తలపై దాడి జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వేద పాఠశాలలో వేదం చదువుతున్న మెదక్ జిల్లా తూప్రాన్‌కు చెందిన లోహిత్ అనే విద్యార్థి గత మూడు సంవత్సరాలుగా పాఠశాలలో వేదం నేర్చుకుంటున్నాడు. శుక్రవారం రాత్రి లోహిత్ తలపై మూడు చోట్ల తీవ్రమైన గాయాలపాలై మరుగుదొడ్డి వద్ద పడి వున్నాడు. శుక్రవారం ఉదయం రోజు వారీ పనుల కోసం మిగితా విద్యార్థులు వేతకగా లోహిత్ మంగుదొడ్డి సమీపంలో రక్తపుమాడుగులో ఉన్న విద్యార్థిని చూసి వేద పాఠశాల సిబ్బంది హుటాహుటిన బైంసాలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వేద పాఠశాలలో సీసీ కెమెరాలు ఉన్న విద్యార్థిపై దాడి సమయంలో పని చేయకపోవడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే వేద పాఠశాలలో వేదం చదువుతున్న విద్యార్థిపై దాడి ఘటన గోప్యంగా ఉంచడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పోలీసులకు సైతం సమాచారం ఇవ్వలేదు. వేద పాఠశాలలో విద్యార్థి దాడి ఘటనపై విద్యార్థి కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. గాయాలపాలైన విద్యార్థి లోహిత్‌కు బైంసాలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. వేద పాఠశాల విద్యార్థి లోహిత్‌పై దాడి ఘటనను పోలీసులు సీరియస్‌గా తీసుకున్నారు. శనివారం ఉదయం వేద పాఠశాలను జిల్లా ఎస్పీ జానకి షర్మిల, ఏఎస్పీ అవినాష్ కుమార్, ముధోల్ సీఐ మల్లేష్, బాసర ఎస్సై గణేష్ పరిశీలించారు. విద్యార్థిపై దాడి ఘటనపై వేద పాఠశాల సిబ్బంది, వేదం చదువుతున్న విద్యార్థుల నుంచి పోలీసు ఉన్నతాధికారులు వివరాలను సేకరించారు.

## స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేసిన ప్రత్యేక బృందం



**ఆదిలాబాద్, మార్చి 22 (ప్రభాత సమాచారం)**

డయాగ్నోస్టిక్ కేంద్రాలకు వచ్చే గర్భిణులకు నాణ్యమైన సేవలను అందించాలని, ఎవరైనా నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని డిప్యూటీ డిఎంహెచ్ఓ సాధన పేర్కొన్నారు. ప్రత్యేక తనిఖీ బృందం సభ్యులు ఆదిలాబాద్‌లోని స్కానింగ్ సెంటర్లను పర్యవేక్షించి పలు సలహాలు సూచనలు చేశారు. రికార్డులను పరిశీలించారు. తనిఖీ బృందం సభ్యులు డాక్టర్ క్రాంతి, మహిళా సాధికారత కో-ఆర్డినేటర్ యశోద, కానిస్టేబుల్ వైష్ణవి ఉన్నారు.



## సంస్కృతి, సంప్రదాయాలకు దిక్సూచి
# సరస్వతీ శిశు మందిరాలు

**ఇచ్చోడ, మార్చి 22 (ప్రభాత సమాచారం)**

ఇచ్చోడ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిరం 44వ వార్షికోత్సవంలో రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు సంస్కారం దేశభక్తి హిందూ సాంప్రదాయం నేర్పే చదువుల గుడులు శిశు మందిరాలని ఒకప్పుడు ఇప్పుడు ఎప్పుడు శిశుమందిరాలు జ్ఞానగ్రంథాలని ఎందరోమంది మహానీయులను తీర్చిదిద్దాయని వాటిని కాపాడే భాధ్యత అందరికి ఉందన్నారు.



## ఇంటికే భద్రాద్రి
# రాములోరి తలంబ్రాలు

**నిర్మల్, మార్చి 22 (ప్రభాత సమాచారం)**

ఏప్రిల్ 6న శ్రీరామనవమి సందర్భంగా భద్రాదిలో జరగనున్న సీతారామచంద్రస్వామి కళ్యాణంలో వినియోగించిన తలంబ్రాలను ఆర్టీసీ కార్గో ద్వారా అందించనున్నట్లు డిపో మేనేజర్ పండరి తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సీతారాముల కళ్యాణ పోస్టర్ను శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బస్టాండ్‌లో ఏర్పాటుచేసిన ప్రత్యేక కౌంటర్‌లో రూ.151 చెల్లించి రశీదు పొందితే ఇంటి వద్దకే తలంబ్రాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్, స్టేషన్ మేనేజర్ ఏఆర్.రెడ్డి, కార్గో ఎగ్జిక్యూటివ్ కిశోర్ కుమార్, కంట్రోలర్లు పాల్గొన్నారు.

## హత్య కేసులో
# నిందితుల అరెస్టు

**కన్నెపల్లి, మార్చి 22 (ప్రభాత సమాచారం)**

వెంకటాపూర్‌లో శుక్రవారం జరిగిన అల్లుడిని హత్య చేసిన కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు తాండూర్ సిఐ కుమార స్వామి, ఎస్సై గంగారాం తెలిపారు. శనివారం కన్నెపల్లి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల వెంకటాపూర్‌లో క్షణికావేశంలో అల్లుడైనా చదువుల లక్ష్మణ్ హత్య కేసులో నిందితులైన పార్వతి రాజయ్య పార్వతి అనిల్ ను శనివారం ఉదయం అరెస్టు రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. భార్య భర్తల మధ్య గొడవ జరుగుతున్న సమయంలో మృతుడి కొడుకు ఫోన్‌లో సమాచారం అందించగా అక్కడకు వచ్చిన వారు అల్లుడైన లక్ష్మణ్‌ను తీవ్రంగా కొట్టి పైకి ఎత్తి కింద పడేయడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి అన్న చదువుల శ్రీనివాస్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తును కొనసాగిస్తున్నామని తెలిపారు.





# మందుల్లేవ్.. మధుమేహంతో జాగ్రత్త!

## సైలెంట్ కిల్లర్..

- వేగంగా వ్యాప్తి చెందుతున్న షుగర్ వ్యాధి
- రోజురోజుకు పెరుగుతున్న మధుమేహ బాధితులు..
- నియంత్రణ ఒక్కటే మార్గం

రక్తంలో గ్లూకోజ్ శాతం పెరిగి పోయి...పరిమితి కంటే అధికంగా ఉండడం వల్ల వచ్చేదే మధుమేహం. దీన్ని వైద్య భాషలో డయాబెటిస్ మిలిటస్ అంటారు. శరీరంలోని ప్రతి కణానికి గ్లూకోజ్ అవసరం. మనం తీసుకున్న ఆహారం జీర్ణమై గ్లూకోజ్‌గా మారి రక్తం ద్వారా కణాలన్నింటికి సరఫరా అవుతుంది. రక్తంలోని గ్లూకోజ్‌ను కణాలు సరిగ్గా వినియోగించుకోవాలంటే ఇన్సులిన్' అనే హార్మోను అవసరం. ఈ హార్మోన్‌ను శరీరంలోని క్లోమం ఇన్సులిన్‌ను సరిగ్గా ఉత్పత్తి చేయలేకపోతుంది. మరికొందరిలో ఉత్పత్తి చేసినా అది సమర్ధవంతంగా వినియోగం కాదు. తద్వారా రక్తంలోనిగ్లూకోజ్ కణాలకు చేరలేక రక్తంలోనే ఉండిపోతుంది. గ్లూకోజ్ శరీరంలో ఉండిపోవడాన్ని మధుమేహం అంటారు. జీర్ణాశయం వెనకాల అడ్డంగా అరంగుళం అవయవమే క్లోమం. క్లోమం రెండు కీలకమైన పనులు చేపడుతుంది. తిన్న ఆహారం జీర్ణం కావడానికి అవసరమైన కొన్ని ఎంజైమ్‌లను ఉత్పత్తి చేస్తుంది. అలాగే రక్తంలో గ్లూకోజ్ ఎక్కువగా పెరిగిపోకుండా, లేక తగ్గకుండా చూసేందుకు అవసరమైన ఇన్సులిన్, గ్లూకోగాన్ హార్మోన్లు అవసరాన్ని బట్టి తయారు చేస్తాయి. మధుమేహం ఎప్పుడు వచ్చిందో కూడా తెలియక పోవచ్చు. అందుకే 30ఏళ్లు నిండిన వాళ్లంతా మధుమేహం పరీక్షలు చేయించుకుంటే మంచిది.

## మధుమేహానికి మందులు లేవు..! నియంత్రణే మార్గం

మధుమేహం వ్యాధి నివారణకు ఇప్పటి వరకు ఎలాంటి మందులు లేవు. ప్రధానంగా స్వీట్లు, ఐస్‌క్రీమ్‌లు, బర్గర్లు తదితర జంక్‌ఫుడ్ ఎక్కువగా తినడం వల్ల స్థూలకాయం ఏర్పడి తద్వారా ఈ వ్యాధి సంక్రమించే అవకాశముంది. ఇది కేవలం వృద్ధులకు మాత్రమే వస్తుందన్నది భ్రమే. చిన్నతనంలోనే ఊబకాయం గలవారు యుక్తవయసులో మధుమేహం బారిన పడుతున్నారు. దీని నివారణకు పటిష్టమైన వ్యూహాన్ని అవలంభించాలి. ఆరోగ్యకరమైన ఆహారంతో బరువును అదుపులో ఉంచుకోవడంతో పాటు శారీరక శ్రమకు అధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

## మధుమేహం లక్షణాలు

- అతి మూత్రం, అధిక దాహం.
- ఆహారం బాగానే తీసుకుంటున్నా బరువు తగ్గిపోవడం.
- చేతులు, కాళ్లు, పాదాలకు తిమ్మిర్లు లేదా మంట.
- జననేంద్రియాలు, శరీరమంతా దురద.
- దెబ్బలు, గాయాలు మానకపోవడం.
- తరచూ దంతాల సమస్యలు, చిగుళ్ల వ్యాధులు వేధిస్తుంటాయి.

## రెండు రకాలు..

**టైప్ 1:** ఈ రకం మధుమేహం బాధితుల్లో క్లోమం ఇన్సులిన్‌ను చాలా తక్కువ మోతాదులో ఉత్పత్తి చేస్తుంది. అందువల్ల టైప్ 1 రకం మధుమేహం బాధితులు తప్పనిసరిగా రోజు కృత్రిమంగా ఇంజక్షన్ల ద్వారా ఇన్సులిన్ తీసుకోవాలి. ఈ రకం సమస్య చిన్న వయసులో మధుమేహం బారిన పడిన వారిలో అధికంగా ఉంటుంది.

**టైప్ 2:** ఈ రకం మధుమేహం వందకు 90 శాతం మందిలో కనిపిస్తుంది. ఈ మధుమేహం 30-40 ఏళ్లు దాటిన తర్వాత ప్రారంభమయ్యే సమస్య. ఈ రకం మధుమేహ బాధితుల్లో ఎంతో కొంత ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేస్తుంది. కానీ, ఈ ఇన్సులిన్ సమర్థవంతంగా పని చేయదు. ఈ రకం మధుమేహం ఉన్న వారు పూర్తిగా ఇన్సులిన్‌పై ఆధారపడాల్సిన అవసరం లేదు. ఈ రకం మధుమేహం గర్భిణీలకు కూడా వచ్చే అవకాశం ఉంటుంది. వీరిలో ప్రసవం తర్వాత మధుమేహం తగ్గిపోవచ్చు. ప్రసవం తర్వాత తగ్గిన వారిలో ఐదు ఏళ్లలో ఎప్పుడైనా తిరిగి రావచ్చు.

## పిల్లలకూ వ్యాధి లక్షణాలు..



నేడు పిల్లలకు సైతం మధుమేహం బెంగ పట్టుకుంది. ఆడుతూ, పాడుతూ హాయిగా తిరగాల్సిన వయసులో వారు మధుమేహం బారిన పడుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 15ఏళ్ల లోపు పిల్లల్లో ఏటా 70వేల మంది టైప్ 1 మధుమేహం బారిన పడుతున్నట్లు సర్వేలు చెబుతున్నాయి. దీనికి ప్రధాన కారణం ఆహారంలోని మార్పులే. జంక్‌ఫుడ్ ఎక్కువగా తినడం వల్ల ఈ వ్యాధి బారిన పడుతున్నారు. వీటి వల్ల ఊబకాయం, అధిక బరువు వంటి సమస్యలు పెరుగుతున్నాయి. తద్వారా పిల్లలు మధుమేహం బారిన పడుతున్నారు. వ్యాధి బారిన పడిన పిల్లలు చక్కగా ఆడుకోవడం ద్వారా శారీరక శ్రమ పెరుగుతుంది. దీంతో మధుమేహం అదుపులో ఉంటుంది.

## నిర్ధారణ ఇలా...

మధుమేహం నిర్ధారణకు రక్తపరీక్ష కీలకమైంది. రక్త పరీక్షలు రోజులో మూడు రకాలుగా చేస్తారు.

### ఉదయం వేళ..

ఉదయం నిద్రలేచిన తర్వాత అరగంట లోపు ఏమి తినక ముందు చేసే రక్త పరీక్ష ఫాస్టింగ్ బ్లడ్ షుగర్. ఇది 125 కంటే ఎక్కువగా ఉంటే మధుమేహం ఉన్నట్లు నిర్ధారిస్తారు. ఈ పరీక్షను ఉదయం 7 నుంచి 8గంటల లోపు చేయడం ఉత్తమం.

### భోజనం చేసిన తరువాత..

భోజనం తర్వాత రెండు గంటలకు చేసిన రక్త పరీక్ష పోస్ట్ ప్రాండియల్ బ్లడ్‌షుగర్. దీనిలో గ్లూకోజ్ శాతం 200 మిల్లీ గ్రాములు ఉంటే మధుమేహం ఉన్నట్లు గుర్తిస్తారు.

### రోజులో ఎప్పుడైనా..

రోజులో ఏ సమయంలోనైనా రక్తంసేకరించి పరీక్షించడాన్ని ర్యాండమ్ పరీక్ష అంటారు. దీనిలో గ్లూకోజ్ శాతం 200మిల్లీ గ్రాముల కంటే ఎక్కువగా ఉంటే మధుమేహం ఉన్నట్లు గుర్తిస్తారు. దీన్ని అధికంగా మధుమేహం ఉన్న వారికి అదుపులో ఉన్నదో లేదో తెలుసుకోవడానికి చేపడతారు.





## కల్లెం వేయకపోతే..

మధుమేహాన్ని అదుపులో ఉంచుకోకపోతే అనేక సమస్యలు వస్తాయి. ప్రధానంగా రోగ నిరోధక వ్యవస్థ దెబ్బతింటుంది. యుక్త వయసులోనే మధుమేహం వచ్చినప్పుడు దానిని అదుపు చేయడం కోసం శ్రద్ద వహించాలి. మధుమేహం బాధితులను చాలా ఎక్కువగా పీడించేది ఇన్‌ఫెక్షన్లు. వీటిలో క్షయ, చర్మవ్యాధులు, అనేక రకాలైన ఇన్‌స్పెక్షన్లు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. రక్తంలో చక్కెర శాతం ఎక్కువగా ఉండడం వల్ల రక్తనాళాలు త్వరగా దెబ్బతింటాయి. తద్వారా చిన్న రక్తనాళాలు దెబ్బతినడంతో కంటి చూపు పోయి అంధత్వం వచ్చే అవకాశం ఉంటుంది. అలాగే మూత్రపిండాలు దెబ్బతిని చివరికి పూర్తిగా చెడిపోతాయి. పెద్ద రక్తనాళాల సమస్యల్లో ప్రధానమైనవి గుండెపోటు, పక్షవాతం, పాదాల సమస్యలు ఏర్పడతాయి. దీర్ఘకాలం పాటు మధుమేహం అదుపులో లేకపోతే శరీరంలోని నాడులు దెబ్బతింటాయి. తద్వారా నొప్పి, స్పర్శ తగ్గిపోవడం జరుగుతుంది.




# లూసీఫర్-2 మోహన్‌లాల్ రెమ్యునరేషన్ ఎంతటే..?

మలయాళ నటుడు, దర్శకుడు పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం ఎల్ 2 ఎంపురాన్. బ్లాక్ బస్టర్ చిత్రం లూసీఫర్ సినిమాకి ఈ చిత్రం సీక్వెల్‌గా వస్తుంది. మలయాళీ సూపర్ స్టార్ మోహన్ లాల్ ప్రధాన పాత్రలో నటిస్తుండగా.. మంజు వారియర్, టోవినో థామస్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నాడు పృథ్వీరాజ్. అయితే ఈ సినిమాకు మోహన్ లాల్ తీసుకున్న పారితోషికం గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు పృథ్వీరాజ్. ఆయన మాట్లాడుతూ.. లల్లెట్టన్ (మోహన్‌లాల్) వలనే ఈ సినిమా సాధ్యమైంది. మోహన్‌లాల్ ఈ చిత్రం కోసం చాలా కష్టపడ్డాడు. ఒక దర్శకుడిగా, నేను నిర్మాతల గురించి ప్రతి క్షణం ఆలోచిస్తాను. మనం ఖర్చు చేసే ప్రతి రూపాయికి విలువ ఇవ్వాలని భావిస్తాను. 'లూసిఫర్ 2: ఎంపురాన్' కోసం మోహన్‌లాల్ ఒక్క పైసా కూడా రెమ్యూనరేషన్ తీసుకోలేదు. ఆయన పారితోషికం వదులుకోవడం వల్లే ఈ సినిమా తెరకెక్కిందని చెప్పడంలో సందేహం లేదు. ఆయన రెమ్యూనరేషన్‌ను కూడా సినిమా నిర్మాణానికి ఉపయోగించాం. స్క్రీన్‌పై చూస్తే ఆ విషయం మీకు స్పష్టంగా అర్థమవుతుంది. గేమ్ ఆఫ్ థ్రోన్స్ నటుడు జెరోమ్ ఫ్లిన్‌తో పాటు చాలా మంది విదేశీ నటులు ఇందులో పాల్గొన్నారు. వారంతా సినిమాకి చాలా సహకారం అందించారంటూ పృథ్వీరాజ్ చెప్పుకొచ్చాడు.



# అది కంప్లీట్ అయ్యే వరకూ..

## అది విని నేను షాక్ అయ్యాను: నిధి అగర్వాల్



సవ్యసాచి సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది యువ కథానాయకి నిధి అగర్వాల్. ఈ సినిమా అనంతరం మిస్టర్ మజ్ను చేసిన కూడా రెండు సినిమాలు పెద్దగా బ్రేక్‌ని అందించలేకపోయాయి. అయితే పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన 'ఇస్మార్ట్‌శంకర్'తో బ్లాక్‌బాస్టర్ హిట్ కొట్టేసింది ఈ భామ. ఆ తర్వాత తెలుగుతో పాటు తమిళ చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. అయితే ఈ భామ తన కెరీర్ ప్రారంభంలో జరిగిన ఒక సంఘటన గురించి తాజాగా పంచుకుంది. తన మొదటి సినిమా టైంలో హీరోతో డేట్ చేయవద్దని చిత్రయనిట్ బాండ్ రాయించుకున్నారని తెలిపింది. బాలీవుడ్ సీనియర్ నటుడు జాకీ ష్రాఫ్ తనయుడు టైగర్ ష్రాఫ్ హీరోగా నటించిన 'మున్నా మైఖేల్' సినిమాతో బాలీవుడ్‌లో నా సినీ ప్రస్థానం మొదలైంది. ఈ సినిమాకు ఒకే చెప్పిన తర్వాత చిత్రయూనిట్ నాతో ఒక కాంట్రాక్ట్‌పై సంతకం చేయించింది. ఆ కాంట్రాక్ట్‌లో సినిమాకు సంబంధించి నేను పాటించాల్సిన నియమాలు ఉన్నాయి. అందులో'నో డేటింగ్' అనే షరతు కూడా ఉంది. దానికి అర్థం సినిమా కంప్లీట్ అయ్యేవరకు నేను హీరోతో నేను డేటింగ్ చేయకుడదని. అయితే ఇది చూడాకుండా నేను సంతకం పెట్టాను. తర్వాత ఈ విషయం తెలిసి నేను చాలా షాక్ అయ్యాను. నటీనటులు ప్రేమలో పడితే పనిపై శ్రద్ధ తగ్గుతుందని టీమ్ భావించి ఉంటుంది. అందుకే ఇలాంటి నిబంధనలు జోడిరచి ఉంటారని అనుకున్నానంటూ నిధి చెప్పుకోచ్చింది. సినిమాల విషయానికి వస్తే.. నిధి ప్రస్తుతం పవన్ కళ్యాణ్‌తో కలిసి 'హరి హర వీరమల్లు' చిత్రంలో నటిస్తుంది. ఈ చిత్రం మే 09న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# బెట్టింగ్ యాప్‌ను ప్రమోట్ చేసిన మెట్రో...

## ప్రభుత్వాన్ని నిలదీసిన అనన్య నాగళ్ల



బెట్టింగ్ యాప్ వివాదం రెండు తెలుగు రాష్ట్రాలను కుదిపేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ విషయంలో సీరియస్ అయిన తెలంగాణ పోలీసులు పలువురిపై కేసు నమోదు చేశారు. కాగా ప్రస్తుతం ఈ కేసుకు సంబంధించి విచారణ కొనసాగుతోంది. ఇదిలావుంటే బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు సినీ ప్రముఖులపై నెటిజన్లు దుమ్మెత్తిపోస్తున్న విషయం తెలిసిందే. నటి అనన్య నాగళ్లను బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు సోషల్ మీడియాలో తిట్టడం మొదలుపెట్టారు. అయితే తనపై వస్తున్న విమర్శలపై స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది అనన్య. బెట్టింగ్ యాప్స్ ప్రభుత్వమే ప్రమోట్ చేస్తుంటే మాకేలా తెలుస్తుంది అంటూ ప్రశ్నించింది. ఈ సందర్భంగా హైదరాబాద్ మెట్రో ప్రమోట్ చేస్తున్న వన్ ఎక్స్ బెట్టింగ్ యాప్ ఫొటోను పంచుకుంది. ప్రభుత్వానికి చెందిన సంస్థ (హైదరాబాద్ మెట్రో) బెట్టింగ్ యాప్‌ను ప్రమోట్ చేస్తుంటే అవి చట్టవిరుద్ధంగా ప్రమోట్ చేయబడుతున్నాయని మనం ఎలా తెలుసుకోవాలి అంటూ అనన్య ఇన్‌స్టాలో రాసుకోచ్చింది. మరోవైపు తాను బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు క్షమాపణలు తెలిపింది అనన్య. 'దయచేసి నన్ను క్షమించండి. నేను తెలిసి తప్పు చేయలేదు. అందరూ టాప్ సెలబ్రిటీలు చేస్తున్నారు కాబట్టి తప్పు కాదని అనుకున్నాను. ఇప్పటినుంచి చాలా జాగ్రత్తగా బాధ్యతగా ఉంటాను. మళ్లీ ఇలాంటి పొరపాటు జరగకుండా చూస్తాను. అప్పట్లో ఆలోచన లేకుండా, అవగాహన లేని స్థితిలో ఈ పని చేశాను. ఒక వీడియో స్టోరీ పోస్ట్ చేసినందుకు వాళ్లు రూ.1,20,000 చెల్లించారు. అప్పుడు నేను దాన్ని కేవలం గేమింగ్ యాప్‌గా, ఒక సాధారణ యాడ్‌గా మాత్రమే చూశాను. కానీ అది బెట్టింగ్ యాప్ అని, దీని వెనుక ఇన్ని సమస్యలు ఉంటాయని అప్పట్లో గ్రహించలేకపోయాను. తర్వాత వాళ్లు ఇచ్చిన డబ్బును కూడా వెనక్కి ఇచ్చేశాను అంటూ అనన్య చెప్పుకోచ్చింది.

# మత్తెక్కిస్తోన్న కళ్లతో కవ్విస్తోన్న ప్రణీత

టాలీవుడ్ నటి ప్రణీత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అక్కర్లేదు. బావ సినిమాతో సినీ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ.. తర్వాత ఏకంగా అగ్ర హీరోల సరసన అవకాశాలు కొట్టేసింది. జూనియర్ ఎన్టీఆర్‌తో కలిసి రభస సినిమాలో నటించింది. తర్వాత పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ సరస అత్తారింటికి దారేది మూవీలో నటించి.. బాపు బొమ్మగా తెలుగు ప్రజల్ని కట్టిపడేసింది. తన అందం, నటన, అభినయం, బొంగరల్లాంటి కళ్లతో యువత గుండెల్ని కొల్లగొట్టిందనడంలో అతిశయోక్తిలేదు. ఇక కెరీర్‌లో ఎదిగే సమయంలో ఈ బ్యూటీ వ్యాపారవేత్త అయిన నితిన్ రాజును పెళ్లి చేసుకుంది. ప్రణీత, నితిన్‌కు 2022లో పండంటి ఆడబిడ్డ జన్మనిచ్చింది. కొద్ది రోజుల కిందట మగబిడ్డకు కూడా జన్మనిచ్చింది. అలాగే పిల్లలతో దిగిన ఫొటోలు కూడా సోషల్ మీడియాలో అభిమానులతో పంచుకుంటుంది. పిల్లలిద్దర్ని సంప్రదాయంగా రెడీ చేసిన పిక్స్ నెట్టింట వైరల్ అవ్వగా.. ఫ్యాన్స్ క్యూట్ కామెంట్స్ పెడుతుంటారు. ఇకపోతే తాజాగా ప్రణీత సుభాష్ సోషల్ మీడియా వేదికన ఓ పోస్ట్ పెట్టింది. 'డార్లింగ్ సాధారణ దుస్తుల ప్రపంచంలో, నల్లటి దుస్తులు ధరించు' అంటూ ఓ క్యాప్షన్ కూడా రాసుకొచ్చింది. ప్రణీత బ్లాక్ డ్రెస్‌లో ఇచ్చిన ఫొజులు నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి.

# టాలీవుడ్‌పై ఆశలు పెట్టుకున్న అవికాగోర్



చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ ద్వారా దక్షిణాది ప్రేక్షకులకు ఇష్టమైన నటిగా మారింది అవికా గోర్. బాలనటిగా బుల్లితెరపై సందడి చేసిన ఈ అమ్మడు.. ఇప్పుడు హీరోయిన్‌గా వెండితెరపై అలరిస్తుంది. ఈ అమ్మడి అందాలకు కుర్రాళ్ళు ఫిదా అవుతున్నారు. చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ తో తెలుగు వారికి బాగా దగ్గరయ్యింది అవికా గోర్. చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ తో తెలుగు వారికి బాగా దగ్గరయ్యింది అవికా గోర్. ఆ తర్వాత రాజ్ తరుణ్ నటించిన ఉయ్యాలా జంపాల సినిమాతో హీరోయిన్ గా వెండితెరకు పరిచయమైంది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఇందులో ఆమె నటనకు మంచి మార్కులు పడ్డాయి. సినిమా కూడా హిట్ కావడంతో వరుసగా అవకాశాలు వచ్చాయి. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ సినిమాలు చేసి మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ. గత కొద్దిరోజులుగా అవికా గోర్ తెలుగు సినిమాలకు దూరంగా ఉంటుంది. బాలీవుడ్ లో ఎక్కువగా ఫోకస్ పెట్టింది. అక్కడ సినిమాలు, వెబ్ సిరీస్ లు చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఇక ఇప్పుడు తెలుగులో మరోసారి అదృష్టం పరీక్షించుకుంది. అది సాయి కుమార్ హీరోగా షణ్ముఖ అనే సినిమాలో నటించింది. హారర్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ సినిమా శుక్రవారం విడుదలైంది. ఆశించిన స్థాయిలో ఈ సినిమాలో ఆకట్టుకోలేకపోయింది. మరి ఈ సినిమా తర్వాత వరుసగా సినిమాలు చేస్తుందా లేదా అన్నది చూడాలి.

# కవ్వాల్ టైగర్ జోన్‌లోని సమస్యలను పరిష్కరించాలి

■ టైగర్ జోన్‌లో అభివృద్ధి పనులను అటవీ అధికారులు అడ్డుకుంటున్నారు..
■ అటవీ ప్రాంత గ్రామాల్లో 3-ఫేస్ కరెంటు అందించడానికి అడ్డుపడుతున్నారు
■ అభివృద్ధి పనులు జరుగుతున్న నియోజకవర్గంలో ఇసుక రవాణాకు అధికారులు అనుమతులు ఇవ్వాలి..
■ అసెంబ్లీలో గళమెత్తిన ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఉట్నూర్, మార్చి 22 (ప్రభాత సమాచారం)**

కవ్వాల్ టైగర్ జోన్‌లో ఫారెస్ట్ అధికారులు అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారని, తక్షణమే అభివృద్ధి పనులు జరిగేలా ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు చేపట్టాలని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శనివారం శాసనసభలో ఖానాపూర్ నియోజకవర్గంలోని సమస్యలపై గళమెత్తారు. నియోజవర్గ పరిధిలో కవ్వాల్ టైగర్ ఫారెస్ట్ ప్రాంతాల్లోని గ్రామాల్లో 3ఫేస్ కరెంటు అందించడానికి అధికారులు అడ్డుకుంటున్నారని, కడెం మండలంలోని గంగపూర్ పరిసర ప్రాంతాలలో 3ఫేస్ కరెంటు ఏర్పాటు చేస్తే ఫారెస్ట్ అధికారులు ఆ గ్రామ ప్రజలను కార్యాలయా లకు పిలిచి ఇబ్బందులకు గురి చేసి అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిస్తున్నారని పేర్కొన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ పనులు దాదాపు పూర్తి అయ్యాయని, ఫారెస్ట్ సమస్యల కారణంగా ఆటంకం కలుగుతుందని, సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. దస్తురాబాద్ మండలంలో పోచమ్మ ఆలయ నిర్మాణానికి ఫారెస్ట్ అధికారులు అడ్డుకుంటున్నారని, అటవీ శాఖ మంత్రి తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్ ఫారెస్ట్ అధికారులు ఆదేశాలు జారీచేసి అభివృద్ధి సక్రమంగా జరగడానికి కృషి చేయాలని కోరారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ఇసుక రవాణాకు అనుమతులు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకులకు 12 నెలల జీతం ఇవ్వాలని, వారిని ప్రతి ఏడాది ఆటో రెన్యువల్ చేయాలన్నారు.

## ఇక ఫోన్ ఇన్ ద్వారా ప్రజావాణి

■ వేసవి దృష్ట్యా ప్రజల సౌకర్యార్థం అర్జీలను సమర్పించేందుకు వీలుగా ఉదయం 10:30 నుంచి 11 వరకు టెలి ఫోన్ ప్రజావాణి
■ ఇంటి వద్ద నుంచే 9100577132 నెంబర్‌కు సమస్యలను వాట్సప్ ద్వారా పంపే అవకాశం ■ నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్, మార్చి 22 (ప్రభాత సమాచారం)**

అధిక ఉష్ణోగ్రతల కారణంగా జిల్లాలోని మారుమూల ప్రాంతాల ప్రజల సహాయార్థం ప్రతి సోమవారం టెలిఫోన్ ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేసవికాలం అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో 24.03.2025 నుండి ప్రతీ సోమవారం ప్రజలు ప్రజావాణి కార్యక్రమానికి తమ అర్జీలను సమర్పించేందుకు వీలుగా ఉదయం 10:30 నుంచి 11 గంటల వరకు టెలి ఫోన్ ప్రజావాణి నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా ప్రజలు తమ ఇంటి వద్ద నుంచే 9100577132 ఫోన్ నంబర్‌ను సంప్రదించడం ద్వారా నేరుగా తమ సమస్యలను తెలిపి, దరఖాస్తులను వాట్సప్ ద్వారా పంపవచ్చునన్నారు. టెలిఫోన్ ప్రజావాణి ద్వారా స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి, ఆన్ లైన్ లో నమోదు చేసి పరిష్కరిస్తామని తెలిపారు. అలాగే 11:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంట వరకు యధావిధిగా సాధారణ ప్రజావాణి కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని దూర ప్రాంత ప్రజలు టెలిఫోన్ ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

### మంత్రి సీతక్కపై అనుచిత వ్యాఖ్యలు..

# రావి శ్రీనివాస్‌కు నేతకు షోకాజ్ నోటీసులు

■ కాగజ్‌నగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ రావి శ్రీనివాస్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేసిన టీపీసీసీ క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ జి.చిన్నారెడ్డి



**కాగజ్‌నగర్, మార్చి 22 (ప్రభాత సమాచారం)**

కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ.. సొంత పార్టీ నేతలపై వ్యవహరిస్తున్న తీరుపై అధిష్టానం సీరియస్ గా ఉన్నది. ఈక్రమంలో కాంగ్రెస్ పాలనకు వ్యతిరేకంగా, పార్టీ నేతలపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు షోకాజ్ నోటీసులు జారీ చేసి.. పార్టీ నుంచి సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. ఇది మరువక ముందే.. మరో కాంగ్రెస్ నేతకు అధిష్టానం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ కాగజ్‌నగర్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ రావి శ్రీనివాస్ ఇటీవల మంత్రి సీతక్కపై పలు విమర్శలు చేశారు. దీంతో ఆయనపై కాంగ్రెస్ పార్టీ నేతలు క్రమశిక్షణ కమిటీకి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు టీపీసీసీ క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ జి.చిన్నారెడ్డి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్కపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఫిర్యాదు మేరకు ఆయనకు నోటీసులు జారీ చేస్తూ క్రమశిక్షణ సంఘం చర్యలు తీసుకుంది. ఈనెల 28వ తేదీలోగా సంజాయిషీ ఇవ్వాలని సూచించింది. లేని పక్షంలో తదుపరి చర్యలు ఉంటాయని ఆ షోకాజ్ నోటీస్‌లో హెచ్చరించారు. అయితే సిర్పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి రావి శ్రీనివాస్‌కు టీపీసీసీ క్రమశిక్షణ సంఘం షోకాజ్ నోటీసులు జారీ చేయడంతో ఆసిఫాబాద్ జిల్లా రాజకీయాల్లో కలకలం రేపుతుంది. మంత్రి సీతక్కతో పాటు పార్టీని గత ఎన్నికల సమయంలో జిల్లా పరిశీలకుడిగా పనిచేసిన సత్తు మల్లేష్‌లపై శ్రీనివాస్ అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు విశ్వప్రసాద్ టీపీసీసీకి ఫిర్యాదు చేశారు. కాగా ఆసిఫాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో రెండు వర్గాలు బలంగా ఉన్నాయి. సిర్పూర్ ఇన్‌చార్జి రావి శ్రీనివాస్ సహా ఆసిఫాబాద్ కాంగ్రెస్ ఇన్‌చార్జి శ్యామ్ నాయక్ తదితరులు విశ్వప్రసాద్‌ను వ్యతిరేకిస్తున్నారు.

## ముస్లింలకు తోఫా కిట్ల పంపిణీ



**దండేపల్లి, మార్చి 22 (ప్రభాత సమాచారం)**

అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం సేవ చేయాలనే త పనతో కొక్కిరాల రఘుపతిరావు చారిటబుల్ ట్రస్టు ద్వారా సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్‌రావు అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా మండలంలోని ముస్లిం మహిళలకు రంజా న్‌కా తోఫా కిట్‌లను డీసీసీ అధ్యక్షురాలు సురేఖతో కలిసి అందజేశారు. రాజీవ్‌గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ జిల్లా అధ్యక్షులు త్రిమూర్తి, లక్షెట్టిపేట మార్కెట్ కమిటీచైర్మన్ దాసరి ప్రేమ్ చందు, పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వర్లు, జడ్పీ మాజీ వైస్ చైర్‌పర్సన్ ప్రవీణ్‌రెడ్డి ఉన్నారు.

**లక్షెట్టిపేట :** రంజాన్ పండుగను కుటుం బసభ్యులతో సంతోషంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అన్నా రు. రంజాన్ పండగ సందర్భంగా కొక్కిరాల రఘుపతి రావు చారిట బుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ఎస్ఆర్ఆర్ గార్డెన్స్‌లో డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖతో కలిసి తోఫాకిట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మార్కెట్ కమిటీవైస్ చైర్మన్ ఆరీఫ్, పార్టీ మండల అధ్యక్షుడు రమేష్, ట్రాన్స్‌పోర్టు మెంబర్ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్, మాజీ కౌన్సిలర్లు యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వెంకటేష్ పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

# పీఎంపీ వైద్యుడి అరెస్ట్

■ అర్హతకుమించి వైద్యం చేసి బాధితురాలిని అస్వస్థతకు గురిచేసిన వైనం
■ గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్‌లో నమోదు, విచారణ
■ ఐదు నెలల గర్భస్థ శిశువు లభ్యంతో కేసులో పురోగతి

**ఉట్నూర్, మార్చి 22 (ప్రభాత సమాచారం)**

అర్హతకు మించి వైద్యాన్ని అందించి ఐదు నెలల గర్భవతిగా ఉన్న ఓ బాధితురాలికి అబార్షన్ చేసి అస్వస్థతకు గురిచేసిన పీఎంపీ డాక్టర్‌ను పోలీసులు అరెస్టు చేసే కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్లే కొన్ని రోజుల క్రితం గుడిహత్నూర్ మండలం గురజా గ్రామ శివారు చెరువులో పసికందు మృతదేహం లభ్యం కావడంతో ఎస్సై మహేందర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయగా 15 సంవత్సరాల బాలికకు సూర్య వంశీ దిలీప్ అనే పీఎంపీ వైద్యుడు అబార్షన్ చేసినట్లు మెడికల్ కౌన్సిల్ ద్వారా నిర్ధారణ కావడంతో గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. జిల్లా వైద్యశాఖ డాక్టర్‌కు అర్హత లేదని సమాచారం మేరకు డాక్టర్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పీఎంపీ వైద్యుడి క్లినిక్‌ను శనివారం జిల్లా వైద్యాధికారి సరేందర్ రాథోడ్ సీజ్ చేశారు. అదేవిధంగా ఇలాంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడే వారిపై నిఘా ఏర్పాటు చేసి ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## విద్యార్థులు కష్టపడి కాకుండా.. ఇష్టపడి చదువుకోవాలి

**మామడ, మార్చి 22 (ప్రభాత సమాచారం)**

విద్యార్థులు ఇష్టపడి చదువుకుంటే ఉన్నత శిఖరాలకు ఎదగవచ్చని డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు అన్నారు. శనివారం మండలంలోని ప్రాథమిక పాఠశాలలో ఎస్ ఆర్ డిజిటల్ క్యాంపెనింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బ్యాగులు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సంస్థ ప్రతినిధులు విజయ్ కుమార్ రెడ్డి నరేష్ రెడ్డిలు చేస్తున్న సేవలను కొనియాడారు. అనంతరం విద్యార్థు లతో కలిసి మధ్యా హ్న భోజనం చేశారు మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, లింగారెడ్డి, నరేష్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

